శ్రీరస్తు శ్రీ లలితాదేవ్యైనమః శ్రీరస్తు

# సిడ్నీపురీ శారదా స్తోత్రమాల



## శ్రీ లలితా సహస్రనామ

## పద్య నమస్సుమాంజలి

ద్వితీయ సంపుటం

భక్తి ప్రపత్తులతో


తూములూరి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి

సిడ్నీ (ఆస్ట్రేలియా)

# కారణ

పరమాణువు నుంచి పరమాత్మ వరకు విస్తరించిన విస్తృతజీవనవిధానం విశ్వసృష్టికి ప్రధాననిధానం. ప్రతి జీవికీ ఒక దేహం - అది మళ్లీ స్థూలం, సూక్ష్మం, కారణం అంటూ మూడు రకాలు - అవి ఒక్కొక్కటీ మళ్లీ అయిదు మూలకాల కలగూర - ఆ మూలకాలకు ఆమూలం పంచకృత్యాత్మక శివశక్త్యాత్మకం. ఇంకో పక్కనుంచి చూస్తే ఇదంతా ఇరవైనాలుగు తత్త్వాల సమాహారం - ఇదే ఆదిశక్తికి సుమహారం, సుమనోహరం. బహిర్దృష్టినుంచి చేసే విశ్లేషణ ఇది.

ఇక అంతర్దృష్టితో పరికిస్తే, దేహమే విశ్వం. అది పంచప్రాణాత్మకం, పంచకోశాత్మకం, పంచభూతాత్మకం, పంచతన్మాత్రకం, షట్చక్రాత్మకం. మనోకైలాసంతో విరాజిల్లే శివశక్త్యాత్మకం. ప్రతిబింబిత పరమాత్మయే దేహంలోని జీవాత్మ. ఏ దృష్టితో చూసినా ఈ సృష్టి సమష్టిగా శివశక్తిమయం, భవనవభావనానిలయం.

దేహి జన్మసంస్కార వికారప్రకారాలననుసరించి నిత్యజీవనకార్యక్రమాలను సాగిస్తుంటాడు. అన్ని జీవుల కోపతాపాలూ, ఆగ్రహానుగ్రహాలు, నిగ్రహవిగ్రహాలు, గుచ్చెత్తి కలబోస్తే వింతరంగులతో విశ్వచిత్రం వెలిగిపోతుంది. అంతా తన ప్రజ్ఞేననీ, తనకున్నదే జ్ఞానమనీ, ఇతరులు అజ్ఞానులనీ భావించే అహంకారం వెల్లువలై కట్టలు త్రెంచుకుని పారుతుందీ విశ్వచిత్రంలో. ఈ అహంకారప్రవాహాన్ని తన లీలావినోదంకోసం అందంగా రంగుకుంచెల్తో తీర్చిదిద్దిన చిత్రకారిణి మాయావిలాసాన్ని గుర్తించి, దర్శించాలంటే ఎంత అదృష్టం (?!!), అంతర్దృష్టం ఉండాలి !!

ఇలా దేహాంతరంలోనుంచి, విశ్వాంతరాళంలోకి విశ్లేషణాత్మకంగా సారించిన దృష్టి ఫలితాలే ఈ సంపుటంలోని నామకుసుమాలు. అతిభారమైన భావంతో,

అంతర్దృష్టి ప్రభావంతో విశ్వసృష్టి వైభవాన్ని విశదీకరించిన ఆణిముత్యాలు, అద్భుత నిత్యసత్యాలు.

ఇంతటి నిగూఢమైన యోగార్థంతో, బాహ్యాంతర సమర్థంతో కూడుకొన్న ఈ నామాల్ని “యోగజ్ఞానశూన్యుణ్ణి ఎలా చెప్పగలుగుతానా?” అని పూజకు వెళ్లినప్పుడల్లా భయంభయంగానే ఉంటూండేది. దాటవలసింది అపారపారావారం, నాది చిల్లుల పడవ - భయం కాదా మరి! పౌర్ణమి రోజుల్లో అయితే రాత్రి పదకొండు దాటేది మంత్రపుష్పసమయం వచ్చేటప్పటికి. అయినా ఆ సమయానికల్లా ఏదో ధైర్యం తోసుకొచ్చేది. అనిర్వచనీయమైన భావనతో సాగిపోయేవి మంత్రపుష్పపద్యకుసుమాలు. ఒక్కోసారి అయిదు, ఆరు కూడా దొర్లుకుంటూ వచ్చేవి సహస్రనామస్తోత్రంలోని ఒక పాదం పూర్తవాలంటే.

అలాగే నా చాదస్తాన్ని ఓర్పుతో భరించి, సహించేవారు అప్పటికే సన్నగిల్లుతున్న భక్తబృందం. బహుశః ఈ శ్లోకాలు అర్థంకాకపోవడంతో కొందరు “ఈ మంత్రపుష్పం ఎందుకుండాలి?” అంటూ సణుక్కునేవారు. పాపం ! వారికి తెలియనిదల్లా ‘ఆ శ్లోకాలకు అర్థం వారికే కాదు, చెప్పేటప్పుడు నాకూ తెలియద’ని. మాలా శ్రీ నివాసన్ దంపతులు మాత్రం ఓపిగ్గా పూజయ్యేవరకూ ఉండి నన్ను సహించేవారు. వారి సాధకబాధకాలు, ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, అమ్మవారి పూజల్లో మాత్రం ఏ లోపం రానిచ్చేవారు కాదు. మొదట్లో వారికీ ఆశ్చర్యం వేసేది ఇలా సంస్కృతశ్లోకాలు చెబుతూంటే మంత్రపుష్పంలో. రానురాను అలవాటయింది వారిక్కూడా. పూజయ్యాక భోజనం చేసేటప్పుడు ఎప్పుడైనా ఆరోజు నామశ్లోకం గురించి అడిగేవారు. అప్పుడు మళ్లా ఒక శ్లోకం మననం చేసుకుని అర్థం కోసం కుస్తీ పట్టడం, మంచి అర్థం స్ఫురిస్తే పరమాన్నభోజనంగా తృప్తిపడటం - వారికీ, వారితో పాటు నాకూ సంతోషంగా ఉండేది.

ఆ అర్థం స్ఫురించడం కూడా నా ప్రజ్ఞ కాదు. అప్పుడు ఆ శ్లోకంలో అర్థం అలా అనిపించింది. ఇంటికొచ్చి వాటిని గుర్తుకు తెచ్చుకుని రాసుకుంటూంటే మరో అర్థం కూడా ఊహకొచ్చేది. తడివితేనే ఇలా రత్నాలు రాలుతూంటే తవ్వుకోగలిగిన శక్తి ఉంటే చెప్పాలా మరి !

మధ్యల్లో వసంత నవరాత్రులు, శరన్నవరాత్రుల పూజా హోమకార్యక్రమాల్లో కూడా అవకాశం ఇచ్చినప్పుడల్లా ఆ పెద్దమ్మకి ఓ పద్యకుసుమం సమర్పించుకొనేవాడిని. అట్లాంటివన్నీ ఈ నామశ్లోకాల్తో కలపకుండా విడిగా ఓ సంపుటంలో పొందుపరచాలని ఉంది.

ఈ అలవాటుకు స్ఫూర్తినిచ్చిన అద్భుతప్రజ్ఞాప్రసవిత్రికి నా వినయవినమిత నమస్సుమాంజలులు.

అవ్యాజకరుణామూర్తి అనుగ్రహాన్ని సదా ఆకాంక్షించే

**- తూములూరి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి**

*శ్లో. ధ్యానధ్యాతృధ్యేయరూపా ధర్మాధర్మవివర్జితా !*

*విశ్వరూపా జాగరిణీ స్వపంతీ తైజసాత్మికా !!* 62

శా. లక్ష్యల్లక్షణలక్షితా త్రిపుటికా సమ్యక్ స్వరూపాత్మకా !
జ్ఞానజ్ఞేయ సవిజ్ఞయాంతర గుణాభేదేనచా వర్తితాన్
సర్వస్సృష్టి సమగ్రరూప సుగుణాలంకార సంశోభితా !
ధ్యాన ధ్యాతృ సుధేయరూప మహితా ! సిద్ధీపురీ శారదా !! 254.

శా. శిష్టాచార పరంపరాక్రమగతాః ధర్మాఽవిరుద్ధాన్ శ్రుతిః
తద్ధర్మాత్ ప్రతికూల నాశనకరాన్ సంఘేన వ్యక్తిర్గణాన్
సచ్ఛీలద్గుణభూషితా ! ఘనసురాతీతా ! సుధీరాన్వితా !
ధర్మాధర్మవివర్జితా ! గుణయుతా ! సిద్ధీపురీ శారదా !! 255.

(24-12-2004 శుక్రవారం)

శా. జాగృత్ స్వప్న సుషుప్త్యతీత తురియావస్థాతు జీవాత్మకం
చైతన్యాత్మక పంచకోశ నియమా సమ్యక్ సుధీరైర్గుణాః
తద్విశ్వాత్తవభేద లేశమతులం బ్రహ్మాండ విశ్వాయుతం
సృష్టిత్కారణ ! విశ్వరూప వినుతా ! సిద్దీపురీ శారదా !! 256.

శా. సర్వజ్ఞాన తదింద్రియాన్ ప్రకటితాన్ జీవాద్యవస్థాకృతాన్
జాగృత్ స్థాన బహిఃసుయజ్ఞకృతవాన్ వైశ్వానరో యాత్మవాన్
చైతన్యార్థ గుణప్రవృద్ధ యతులస్సంచారసంస్థానతా
ద్వాణీ ! జాగరిణీ ! దయాప్రసరిణీ ! సిద్దీపురీ శారదా !! 257.

శా. నిద్రావస్థితమానసా సకలధర్మాన్ కర్మనిర్వర్తయా
సూక్ష్మాల్లోకవిహారజీవమయ సాక్షీభూత సర్వేశ్వరీ !
ప్రజ్ఞామాత్రక వాసనాభరిత యాస్వప్నేత్యనిత్యాత్మతాన్
స్వాపంతీ ! బిసతంతుతన్వి మహతీ ! సిద్దీపురీ శారదా !! 258.

శా. స్వప్నం సూక్ష్మతమం తమోగుణమయం సమ్యగ్గుణాసంగతం
తస్థిద్వ్యష్టికదేహపాలనకరాం యత్తైజసా నామకం
ఆత్మస్యాద్వరపాద తైజసగుణా యాంతర్ముఖా చేతనాః
విశ్వన్మాతృక ! తైజసాత్మికవరా ! సిద్దీపురీ శారదా !! 259.

(26-12-2004 ఆదివారం మార్గశిరపౌర్ణమి)

*శ్లో. సుప్తా ప్రాజ్ఞాత్మికా తుర్యా సర్వావస్థావివర్జితా !*
*సృష్టికర్త్రీ బ్రహ్మరూపా గోప్త్రీ గోవిందరూపిణీ !!* 63

శా. మాయాజ్ఞానపరీత నిశ్చలమయం సౌషుప్తతా నిద్రయా
ఆహంకారసుఖాధికా గుణతమో వృత్తేతు ప్రాగల్భ్యతాన్
బుద్ధిర్మానసమేకలీన హృదయస్థిత్యేతి సాక్షీకృతా !
సుప్తా ! నిర్మలచిత్తవృత్తి వరదా ! సిద్దీపురీ శారదా !! 260.

శా. సౌషుప్త్యాంతర జీవలక్షణ సమిష్టీరూప ప్రజ్ఞాఖ్యతాన్
తత్ ప్రజ్ఞాన్విత సూక్ష్మచేతనధృత జ్ఞానేన యత్కారణాన్
సర్వప్రజ్ఞ సుఖానుభావ మనసోల్లాసాభి ప్రాజ్ఞాత్మికా !
విజ్ఞానాత్మక సర్వప్రజ్ఞమహితా ! సిద్దీపురీ శారదా !! 261.

శా. బుద్ధిర్మానసయోగమార్గగమనాత్ సాహస్రపద్మాశ్రయాన్
తుర్యావస్థిత చిత్కళాయుతగుణాత్ బుద్ధిస్తథా చిన్మయః
జాగృత్స్వప్న సుషుప్త్యతీత వరసాక్షీభూత సూక్ష్మాకృతా !
తుర్యా ! కార్యసదానుకూలవరదా ! సిద్దీపురీ శారదా !! 262.

శా. తుర్యాతీత సమస్త చిన్మయకృతం ఆనంద సానందతాన్
జీవన్ముక్త శరీరలక్షణకృతం మోక్షస్థితిం సాధ్యతాం
సుప్తావస్థ యతీతప్రజ్ఞమహితాన్ యోగీశ్వరైః స్సేవితా !
సర్వావస్థవివర్జితా ! సురనుతా ! సిద్దీపురీ శారదా !! 263.

(31-12-2004 శుక్రవారం)

శా. త్రైగుణ్యాత్మక యోగమూలక జగత్ సృష్టేతు యాజ్ఞాపయా !
కర్మాధీన ప్రకార జన్మలభతాన్ జీవాన్ పునర్జాయతామ్
బ్రహ్మేవిష్ణు సదాశివేపి చరితం త్వయ్యాజ్ఞయా స్సర్వదా
సర్వాధీశ్వరి ! సృష్టికర్త్రి ! వరదే ! సిడ్నీపురీ శారదా !! 264.

శా. యేనస్సర్వ విజానయేతి సకలాధారామిదం విశ్వయా
త్తద్దేవాన్ రజసేతి తత్త్వమహితం సర్వాంతరవ్యాపితం
యావత్సృష్టి వినిర్మితార్థ మహిత శ్శక్త్యాభిసంశోభితా !
బ్రహ్మరూప ! సమర్ధభావనయుతా ! సిడ్నీపురీ శారదా !! 265.

శా. మాయాంతు స్వయమాత్మనా గుణయుతా యాసంవృణోతీతయా
సర్వద్రక్షక పాలనాధృత మహాశక్త్యాత్మికా రూపకా !
ఆంతర్యాత్పరబ్రహ్మగోపనవరా ! సర్వాంతరావ్యాపితా !
గోప్త్రీ ! విజ్ఞత గోపనాధికరణీ ! సిడ్నీపురీ శారదా !! 266.

శా. సర్వవ్యాపక జీవరక్షణ మహత్తత్త్వాది సల్లక్షణా
ద్విశ్వాంతర్గత విష్ణురూప విలసా ! వేదాంతవిద్వన్నుతా !
గోసంరక్షిత కాంతికారణఘృణీ ! గోవింద సద్రూపిణీ !
విజ్ఞానాత్మక ప్రాజ్ఞతాగుణమణీ ! సిడ్నీపురీ శారదా !! 267.

(7-1-2005 శుక్రవారం)

*శ్లో. సంహారిణీ రుద్రరూపా తిరోధానకరీశ్వరీ !*

*సదాశివానుగ్రహదా పంచకృత్యపరాయణా !!* 64

శా. సృష్ట్యాంతర్గత జీవజాల సమతత్వాలోకనా లోచనా !
మాహేశ్వర్య తమోగుణాధిగమనా ! విశ్వాని సత్వాలనా !
కాలాంత ప్రళయేన జీవసకలాన్ త్వల్లీనతాన్ పాలనా !
సంహారిణ్యధి పాపహారిణి ! గుణీ ! సిడ్నీపురీ శారదా !! 268.

శా. దుఃఖాన్ ద్రావయ సౌఖ్యదాతృవరగర్వాధీత రూపన్మయా !
ఓంకారేణ సమస్తశబ్దలయినా మిత్యేవ జీవానినా
సాక్షాదీశ్వర లీనతా ! వరనుతా ! యేకాదశా రుద్రయా
స్సర్వశ్శక్తిద ! రుద్రరూప ఘనతా ! సిడ్నీపురీ శారదా !! 269.

శా. కల్పాంత ప్రళయేన సృష్టిలయినా చైతన్యరాహిత్యతాం
బీజ్రదూపక కారణాత్మక మహాశక్త్యేతు నిక్షిప్తవాన్
తత్ సర్వేణ పునర్వినిర్మిత తిరోధానత్కరీ ! భాస్వరీ !
కార్యాత్కారణ సంవిధానలహరీ ! సిడ్నీపురీ శారదా !! 270.

శా. సంకల్పాత్ఫలితేతి శక్తిమహితా ! ఐశ్వర్య సంశోభితా !
పంచబ్రహ్మమహేశ్వరస్య వరమాయాశక్తి సంపన్నతా !
సృష్టిస్థిత్ లయకారణా ! శుభగుణా ! జీవాస్సుసంపోషణా !
భాసోల్లాసిత ! ఈశ్వరీ ! సురవరీ ! సిడ్నీపురీ శారదా !! 271.

(14-1-2005 శుక్రవారం)

శా. శుద్ధస్సత్త్వ ప్రధాన లక్షణ శివతత్త్వానురూపాన్ గుణాన్
కాలాంతః ప్రళయేన సాక్షిమహిత స్సృష్ట్యైతు సంపన్నతాన్
పంచబ్రహ్మకృతా ! సదా సురనుతా ! శర్వైక్య శోభాన్వితా !
శాంతాకార ! సదాశివా ! శుభకరా ! సిడ్నీపురీ శారదా !! 272.

శా. కల్పాంతేన సమస్తబీజ తవసత్కుక్షేన నిక్షిప్తయా
కల్పారంభ పునః విసృష్టికరణా కారుణ్యవర్షప్రదా !
మోక్షార్థాన్విత యోగిమానసవరస్సంభావితా ! భాసితా !
భక్తానుగ్రహదా ! సదా యభయదా ! సిడ్నీపురీ శారదా !! 273.

శా. సృష్టిస్థిత్ లయకార్యకారణగుణా త్రైమూర్త్య యాదేశకా !
తిరోధాన యనుగ్రహేతు ఘనబంధన్మోక్ష సంపత్ప్రదా !
ఆసక్తాన్విత భక్తమోక్ష వరదా ! ఆనంద చిద్రూపకా !
పంచకృత్య పరాయణా ! వరగుణా ! సిడ్నీపురీ శారదా !! 274.

(21-1-2005 శుక్రవారం)

*శ్లో. భానుమండలమధ్యస్థా భైరవీ భగమాలినీ !*
*పద్మాసనా భగవతీ పద్మనాభసహోదరీ !!* *65*

శా. భాశోభద్ఘనమండలాయుత వరన్మధ్యేన సమ్యక్స్థితా !
తేజోత్పత్త్యధికారణాకృత సురాధ్యక్షేణ సంపూజితా !
జ్వాలామాలయుతా ! యనాహతమహాపద్మేన సంవాసితా !
భానోర్మండలమధ్య సుస్థిరవరా ! సిడ్నీపురీ శారదా !! 275.

శా. కన్యాద్వాదశవర్ష శోభిత లసత్ కారుణ్య హర్ష ప్రదా !
అష్టద్భైరవమూలశక్తి పరమేశ్వర్యాన్ మనోహారిణీ !
షట్చక్రోపరి పద్మమధ్య నిలయా ! లోకాన్ సదా పాలయా !
శ్రీదేవీ ! వర భైరవీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 276.

శా. ఐశ్వర్య శ్రియ వీర్య సద్య యశసః విజ్ఞాన వైరాగ్యయా
షాడ్గుణ్యాన్విత శోభితా ! రవికళామాలా సమాలంకృతా !
ద్వాదశ్యార్క పరీవృతా ! పరతరాత్కాల స్వరూపా ! శివా !
వామా ! శ్రీ భగమాలినీ ! యమలినీ ! సిడ్నీపురీ శారదా !! 277.

(24-1-2005 సోమవారం పుష్యపౌర్ణమి)

శా. మూలాధార సహస్ర పర్యుత వరత్వద్మేతి సింహాసనా !
అష్టద్రాజ మహానిధీశ్వర పరబ్రహ్మోస్తు సంసేవితా !
సృష్టిశ్శాశ్వతధర్మలక్షణమివా పద్మాసనా సుస్థితా !
భక్తానుగ్రహముద్ర శోభితవరా ! సిడ్నీపురీ శారదా !! 278.

శా. వైరాగ్యాది సమస్త సద్గుణ గణాలంకార సద్భూషితా !
చైతన్యాత్మక కాంతితత్త్వ మహితా ! హృద్యంతరావాసితా !
సృష్టిర్నాశన సర్వమూల ఘున విజ్ఞానాత్మకా ధీరతా !
ఐశ్వర్యాన్విత భాసితా ! భగవతీ ! సిడ్నీపురీ శారదా !! 279.

శా. దైవదృజ్ఞ సముద్భవా ! సురనుతా ! శ్రీ విష్ణు సద్ధర్మయా
నాభిర్దేశజ పద్మశోభిత వరస్సంభావ్య పద్మస్థితా !
కించిద్భేద సమర్ధశక్తి సమతా ! నారాయణాన్ మానితా !
పద్మన్నాభసహోదరీ ! సురవరీ ! సిడ్నీపురీ శారదా !! 280.

(28-1-2005 శుక్రవారం)

*శ్లో. ఉన్మేషనిమిషోత్పన్న విపన్న భువనావళిః !*
*సహస్రశీర్షవదనా సహస్రాక్షీ సహస్రపాత్ !!* *66*

శా. త్వద్యున్మేష సమస్తసృష్టిభవతాం కారుణ్యతాం సుస్థితాం
త్వత్ శాంతాన్ నిమిషేన సర్వప్రళయాస్పష్ట్యాస్తు త్వల్లీనతాం
ఉన్మేషాన్నిమిషోత్పతత్య విపదాస్సర్వే భువన్యావళీః
రక్షంతే యనిమేషతా తవకృపా ! సిడ్నీపురీ శారదా !! 281.

శా. సర్వజ్జీవశిరస్సమేతవదనాన్ సర్వే సమాన్ పాలయన్
సర్వాలోచనభావనా విలసతా ! సాధుజ్జనాసేవితా !
భావాభావప్రభావభాసురవరా ! భక్తానురక్తాప్రియా !
విశ్వస్సాక్షి సహస్రశీర్షవదనా ! సిడ్నీపురీ శారదా !! 282.

శా. సర్వద్దేవత శక్తిమూలవర మాహేంద్రస్య సామర్థ్యతా !
సర్వప్రాణి సుదర్శనాధిగుణ సత్త్వాసాది శక్తిత్వయా !
సర్వజ్జీవకృతాధికర్మకరణా స్సాక్షేతు వీక్ష్యత్వయా !
సాహస్రాక్షి ! సులక్షణాభరణయా ! సిడ్నీపురీ శారదా !! 283.

శా. విశ్వానంత సమస్తజీవయచలాన్ రూపాసమాధిష్ఠితా !
జీవచ్చేతనసాధనాధిగమనాత్ పాదాస్తు ప్రాసాదతా !
త్రైమూర్త్యాత్మక సర్వశక్తిసహితా ! సర్వార్థ సంపత్ప్రదా !
వైరాడ్రూప ! సహస్రపాదమహితా ! సిడ్నీపురీ శారదా !! 284.

(4-2-2005 శుక్రవారం)

*శ్లో. ఆబ్రహ్మకీటజననీ వర్ణాశ్రమవిధాయినీ !*

*నిజాజ్ఞారూపనిగమా పుణ్యాపుణ్యఫలప్రదా !!* 67

శా. బ్రహ్మాండాది సమస్తవిశ్వనిలయజ్జీవేశ్వరీ ! ఈశ్వరీ !
సృష్టిత్కర్తృ పిపీలికాది సకలప్రాణేతు సృష్ట్యంకరీ !
జన్మల్లక్ష్యఫలానుభూతి దదతా కర్మానుగుణ్యానుగాన్
యాబ్రహ్మాది సమస్తకీటజననీ ! సిడ్నీపురీ శారదా !! 285.

శా. సత్త్వజ్ఞాన సువీర్యసంపదకృతన్నిర్వాహ వర్ణాస్తునా
బ్రహ్మచర్య సుగార్హపత్య ఘునవానప్రస్థ సన్యాసయా
సంసారార్ణవతారణావతరణా ! వర్ణాశ్రమాపాలినీ !
ధర్మాధర్మనివర్తకార్యకరణా ! సిడ్నీపురీ శారదా !! 286.

శా. ఇంద్రాగ్నీ వరుణానిలాది సురశ్రేష్ఠశ్చార త్వయ్యాజ్ఞయా !
లోకాదీన్ తవశాసనాధిగుణ శబ్దబ్రహ్మవేదాత్మనా !
ఋుక్సామాది సమస్తవేద శ్రుతినా త్వన్నామ సంకీర్తనాత్
స్వాజ్ఞారూపసుగమ్యభావనిగమా ! సిడ్నీపురీ శారదా !! 287.

శా. సత్కార్యాణి సదాచరేతు నియమాన్ సత్యాన్ సదాపాలయన్
పుణ్యం లభ్యతి తద్గతేన ఫలితాన్ దద్యాతు త్వల్లీలయా !
దుష్టాలోచన దుష్కృతేతి పతితాం పాపాంధకూపాన్ జనాన్
పుణ్యాపుణ్యఫలప్రదా ! యభయదా ! సిడ్నీపురీ శారదా !! 288.

(11-2-2005 శుక్రవారం)

*శ్లో. శ్రుతిసీమంతసిందూరీకృత పాదాబ్జధూళికా !*

*సకలాగమసందోహ శుక్తిసంపుట మౌక్తికా !!* *68*

శా. వేదజ్ఞాన విశేషసన్మతకృతా యామోదముద్రాన్వితా !

పాదాంతేతి సధూళిధూసరిత విద్వత్కాంతి శీర్షాయుతా !

తత్త్వజ్ఞానద ! సర్వవాఙ్మయ శ్రుతిస్సీమంతసిందూరికా

కృత్పాదాబ్జసధూళికా ! సురలతా ! సిడ్నీపురీ శారదా !! 289.

శా. సర్వశ్శాస్త్రవినీత వేదనిబిడీకృత్వాతు విజ్ఞానతా

స్వాతీవర్షిత బిందుమౌక్తికవరాన్నిక్షిప్యతాద్గోపతా !

మాహాషోడశిమంత్రరాజ సకలాయావేదసందోహతా

శ్శుక్తిస్సంపుటమౌక్తికా ! గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 290.

(18-2-2005 శుక్రవారం)

*శ్లో. పురుషార్థప్రదా పూర్ణా భోగినీ భువనేశ్వరీ !*
*అంబికానాదినిధనా హరిబ్రహ్మేంద్రసేవితా !!* 69

శా. ధర్మం జీవనధర్మకర్మ నియమాత్కృత్యేతు శక్తిప్రదా
అర్థం ధర్మసుసాధనైక కరణా కామేపి సిద్ధ్యంతునా
మోక్షం ముక్తసుసంగతస్థితియుతాన్ సత్సంగతే స్సాధితాన్
చాతుర్థ్యాత్పురుషార్థసప్రద వరా ! సిడ్నీపురీ శారదా !! 291.

శా. సృష్ట్యాద్యంత ప్రమాణపూర్ణమహితా ! దుష్కృత్యనాశంకృతా !
వృద్ధిక్షయ్యధికం విలోమరహితా ! హృద్యానవద్యాకృతా !
రాకాచంద్రసమానకాంతివిలసద్యోగీశ్వరాన్మానసాన్
పూర్ణాత్పూర్ణముదుచ్యతశ్రుతినుతా ! సిడ్నీపురీ శారదా !! 292.

శా. సౌఖ్యానంద శుభానుభూతివరదా ! సంపూర్ణభోగావహా !
భోగిద్భూషణ ప్రేమకారణగుణా శోభాస్తు సద్భూషణా !
మూలాధారకచక్రసంస్థితవరాద్భద్రాకృతే భోగినీ !
భోగాతీత గుణావతీర్ణ కరుణా ! సిడ్నీపురీ శారదా !! 293.

శా. ఆపాతాళసమస్తలోకయుత బ్రహ్మాండాధిలోకేశ్వరీ !
దేహాంతర్యుత ప్రజ్ఞధీరఘునవిజ్ఞత్వాది శక్తీశ్వరీ !
జాతజ్జీవిత జీవనాధిగుణ భూతాధీశప్రాణేశ్వరీ !
కామాక్షీ ! భువనేశ్వరీ ! సురవరీ ! సిడ్నీపురీ శారదా !! 294.

(23-2-2005 బుధవారం మాఘపౌర్ణమి)

శా. సర్వప్రాణి సురక్షణాధికరణా ! కారుణ్య సద్వీక్షణా !
మాతృప్రేమసుధాప్రపూర్ణసగుణా ! సౌభాగ్యవిస్తారణా !
మాయామోహిత విశ్వపాలనగుణా ! మాధుర్యవాగ్భూషణా !
సర్వజ్జీవహృదంబికా నుతగుణా ! సిడ్నీపురీ శారదా !! 295.

శా. ఆద్యంతాకృతలక్షణారహిత సత్యానంత శక్తీశ్వరీ !
జాతన్మృత్యుగుణాధిరాహిత సునిత్యానంద యోగీశ్వరీ !
భక్తానుగ్రహ మోక్షదాయిని ! సదానందానుభవ్యేశ్వరీ !
ఆత్మజ్ఞానధనా ! యనాదినిధనా ! సిడ్నీపురీ శారదా !! 296.

శా. విశ్వస్థిత్యధికారపూరిత మహానారాయణాత్పూజితా !
సృష్టిత్కారణశక్తిపూర్ణ పరమేష్ఠీ సేవితాంఘ్రిత్వయా !
మాహేంద్రాత్సురపూజితా వరహరిబ్రహ్మేంద్రసంసేవితా !
సర్వే ధ్యాయతి తాం సభక్తివినుతాం ! సిడ్నీపురీ శారదా !! 297.

(25-2-2005 శుక్రవారం)

*శ్లో. నారాయణీ నాదరూపా నామరూపవివర్జితా !*
*హ్రీంకారీ హ్రీమతీ హృద్యా హేయోపాదేయవర్జితా !! 70*

శా. సర్వాంతర్య చరేతి లక్షణమివా బాహ్యంతరా వ్యాప్తయా
పాంచద్భౌతిక దేహసంస్థితవరా స్సంసేవితా శోభితా !
మాహేశ్వర్య సుతత్త్వ సత్త్వవర గౌరీరూప నారాయణీ !
సర్వజ్ఞానప్రదాయినీ ! పరశివా ! సిడ్నీపురీ శారదా !! 298.

శా. అవ్యక్తాని సముద్భవాన్ ప్రథమ వ్యక్తానీత నాదాత్మికా !
తన్నాదాయుత సర్వభూతవర జీవద్రూప సంశోభితా !
సత్సంకల్పక శక్తిపూరిత మహానాదోన్నతా పూర్ణతా !
బిందుస్సంభవ నాదరూప మహితా ! సిడ్నీపురీ శారదా !! 299.

శా. మిధ్యామాత్రక నామరూపరహితా ! నిత్యత్వ సత్యాన్వితా !
నాదోద్భూత సమస్తనామగుణరూపాతీత నిత్యస్థితా !
సృష్ట్యార్థాన్ పరమాణురూప ఘనశక్తిర్వ్యాప్త సర్వాంతరా !
నామఃరూపవివర్జితా ! గుణయుతా ! సిడ్నీపురీ శారదా !! 300.

(4-3-2005 శుక్రవారం)

శా. స్థూలసూక్ష్మకకారణాకృత సుదేహారూప సంజ్ఞాత్మకం
సృష్టిస్థిత్లయశక్తియోగమహితం హృల్లేఖవాచ్యాత్మకం
మాయాబీజ ప్రసిద్ధతత్త్వసహితం బ్రహ్మేంద్రసంకీర్త శ్రీ
హ్రీంకారీ ! భువనేశ్వరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 301.

శా. సర్వజ్ఞానసమన్వితం వినయతా సంశోభితం సంతతం
యోగధ్యాననిమగ్నతత్త్వవిదితం యానందసమ్మోహితం
లజ్జాశోభిత యక్షరాకృతమయీ ! తుష్టిర్మతీ ! హ్రీమతీ !
సర్వజ్జీవప్రభావితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 302.

శా. ఓజస్యాదభిలాషపూర్వక హృదంతర్యాస్తు సుస్పందితాన్
సర్వోపాసక యోగసిద్ధహృదయా సంతిష్ఠ సంతుష్టతా !
సౌందర్యాన్విత రూపశోభిత ! జనానందానుసంధీయతా !
హృద్యా ! సద్యసువిద్యసద్యశ ప్రదా ! సిడ్నీపురీ శారదా !! 303.

శా. ఇష్టానిష్టవిభేదలేశమతులం సర్వం సమానాద్దృశం
హర్మ్యేవా సువనేవ సర్వసమతాదృష్టేతు శీతాంశునా
భక్తిర్భావ ప్రమాణమేవ తవపాదాంభోజసేవాన్ దదాన్
హేయోపాధివివర్జితా ! బుధనుతా ! సిడ్నీపురీ శారదా !! 304.

(11-3-2005 శుక్రవారం)

*శ్లో. రాజరాజార్చితా రాజ్ఞీ రమ్యా రాజీవలోచనా !*
*రంజనీ రమణీ రస్యా రణత్కింకిణిమేఖలా !!* 71

శా. తారాధీశ ధనేశ్వరాదిసురరాజ్రద్రాజసంసేవితా !
సామ్రాజ్యాధిపపూజితా సురవరాస్సంపూజితా రాజితా !
విద్వద్రాజసుపూజితా ! సకలసంపద్రాజరాజార్చితా !
స్వారాజ్యంసుఖభాజనా ! నుతజనా ! సిడ్నీపురీ శారదా !! 305.

శా. విశ్వస్సృష్టిసమర్ధపాలనకృపాపారంగతా రాజితా !
రాజాధీశ్వరయోగిపుంగవ సురాధ్యక్షేణ సంపూజితా !
రాజన్మంత్రసమర్చితా ! వరమహాశ్రీ చక్రసంవాసితా !
రాజ్ఞీ ! ప్రజ్ఞప్రభాసమానకలితా ! సిడ్నీపురీ శారదా !! 306.

శా. ఆహ్లాదాకృతిమూర్తిమంత సుగుణాలంకారసద్రూపకా !
సౌందర్యాన్వితదేహభాసిత విలాసాకార లావణ్యతా !
దేవేంద్రాదికవీశ్వరాః తవగుణాన్ రూపాణి సంకీర్తితా !
రమ్యా ! సౌమ్యగుణాధికా ! శుభరమా ! సిడ్నీపురీ శారదా !! 307.

శా. పూర్ణజ్ఞానవిరాజితాఖిల మహాకాంత్యైః సముద్భాసితా !
రాత్ర్యాధీశదివాకరప్రభవ యుద్యత్కాంతి నేత్రైర్యుతా !
భక్తాభీష్టద వీక్షణేపిఘనతా ! రాజీవసల్లోచనా !
రాజీవాక్షసహోదరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 308.

(18-3-2005 శుక్రవారం)

శా. లోకాధీశమహేశ్వరస్య సుమనస్సంతోష శ్రీ రంజనీ !
పాపారణ్యమహాతరుప్రహర ధీరాధీశప్రాభంజనీ !
షడ్వర్గాదిమనోవికారకఘనచ్ఛేదాభినీరంజనీ !
రంజన్యత్బుధరంజనీ ! గుణఖనీ ! సిడ్నీపురీ శారదా !! 309.

శా. మాహేంద్రాదిసమస్తదేవతగణాన్ రమ్యంతు త్వశ్శక్తయా !
భక్తిర్భావితమానసా రమయతే సత్పుణ్యమోక్షప్రదా !
జ్ఞానాద్భాసితయోగిమానస సదారమ్యంతు ప్రజ్ఞాకృతా !
రమ్యత్వాన్ శుభరంజనీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 310.

శా. సర్వద్వస్తుసుసారభూతరసనా రూపేణ ప్రఖ్యాతినా !
విశ్వస్సృష్టిసమంతరేణ పరమాత్మారూప సంవాసినా !
బ్రహ్మాత్మైక్యసురూపిణీ ! రసధునీ ! బ్రహ్మాండసద్వ్యాపినీ !
రస్యానందశుభప్రభావలహరీ ! సిడ్నీపురీ శారదా !! 311.

శా. హేమన్నూపురకాంచికా వరమణీ తన్మేఖలాభాసితా !
మాహామంత్రపదాక్షరాధ్వనిగుణాసంకేతశక్త్యాన్వితా !
సౌందర్యాన్విత సత్స్వరూపక రణత్కింకిణ్యతామేఖలా !
మాతా! సర్వపునీత ! భూసురనుతా ! సిడ్నీపురీ శారదా !! 312.

(25-3-2005 శుక్రవారం)

*శ్లో. రమా రాకేందువదనా రతిరూపా రతిప్రియా !*
*రక్షాకరీ రాక్షసఘ్నీ రామా రమణలంపటా !!* 72

శా. ఆస్థిత్వస్థితిశక్తిసర్వవిభవాత్సంకేతనా చేతనా !
పంచప్రాకృతిభావనాకృతపరాశోభానుభవ్యాత్మనా !
విష్ణుశ్శక్తి చరాచరస్యజగతారూపా సుసంశోభనా !
లక్ష్మీవాగధిరూపభాసిత రమా ! సిడ్నీపురీ శారదా !! 313.

శా. సృష్టిత్వన్ముఖదర్పణేవప్రతిబింబత్వాతు సందృశ్యతా !
ఈశత్తత్త్వసమగ్రదర్శవర సద్వ్యక్తాస్తు సంపూర్ణతా !
పూర్ణానంద సబిందుమాత్రక పరబ్రహ్మస్వరూపా ! శివా !
రాకేందుర్వదనా ! సురారిదమనా ! సిడ్నీపురీ శారదా !! 314.

శా. ఆసక్త్యాకృతమోదమానసమహాయోగస్థితిద్రూపకా !
ఆనందానుభవాధిగోచరఫలాద్యాసక్తిరక్తీకృతా !
మాయాదైవతబీజరూపమహితా ! మాయాద్వశీకృత్యతా !
ఈంకారా ! రతిరూప ! పాపహరణా ! సిడ్నీపురీ శారదా !! 315.

శా. మారోత్సాహక భామినీ విలసప్రేమాధీత రూపాన్వితా !
జీవత్కర్మప్రధానసంస్కృత రతిప్రీతింకరీ ! శాంకరీ !
కార్యాసక్తి వరానురక్తి తవభక్తాభీష్ట ముక్తింకరీ !
అంతర్మాయ ! రతిప్రియా ! గుణమయా ! సిడ్నీపురీ శారదా !! 316.

(1-4-2005 శుక్రవారం)

శా. దిక్చక్రాంతర సర్వజీవసమతాలోకాన్ సుభిక్షాకరీ !
దుష్టాలోచన తత్పరాన్ బహువిధా దండేన శిక్షాకరీ !
సర్వోపాధి సురక్షితాగుణభరీ ! శిష్టేతు రక్షాకరీ !
దీక్షాదక్షప్రమోదభావనకరీ ! సిడ్నీపురీ శారదా !! 317.

శా. భక్తానుద్ధరణేన దైత్యవరసంహారాతి శౌర్యోత్సుకా !
అంతశ్శత్రునిబర్హణాధికరణాన్ యోగీశ్వరాన్ పాలయా !
దైవద్వేష దురాత్మకాన్ ప్రహరతా యారాక్షసఘ్నీన్నుతా !
రాజ్ఞీలక్షణసన్నుతా ! బుధనుతా ! సిడ్నీపురీ శారదా !! 318.

శా. దోషాన్నాశకృతాగ్నిబీజ జలబీజాక్షర్య సంయోగతా !
నిత్యానందసులక్షణాన్విత శుభస్సంపన్నధీరాకృతా !
నైర్మల్యాత్మక క్రీడరంజిత సదా యోగీశ్వరానందితా !
రామా ! సోమవరాభిరామ ! పరమా ! సిడ్నీపురీ శారదా !! 319.

శా. కామేశ్వర్య మనోనురాగ రమణీ ! కామాగ్ని సంహారిణీ !
అన్యోన్యత్వ సదానురాగభరణీ ! ఆనంద చిద్రూపిణీ !
విశ్వానంత సదాశివారమణలంపట్ బాల చూడామణీ !
బ్రహ్మజ్ఞానవిచారలంపటగుణా ! సిడ్నీపురీ శారదా !! 320.

(8-4-2005 శుక్రవారం)

*శ్లో. కామ్యా కామకళారూపా కదంబకుసుమప్రియా !*
*కల్యాణీ జగతీకందా కరుణారససాగరా !!* *73*

శా. ధర్మార్థీ వరసత్యసద్గుణగుణా సద్ధర్మ సంప్రత్పదా !
కామార్థార్థి సమస్తభోగసుఖసంప్రాప్తేన సంభావ్యదా !
మోక్షార్థీ జనమోద మోక్షమరదా ! సాక్షాస్సదానందదా !
కామ్యా ! జ్ఞానప్రసాదభావనవరా ! సిడ్నీపురీ శారదా !! 321.

(9-4-2005 ఉగాది శనివారం ఉదయం)

శా. క్లీంకారాంతర నాదబిందురశనా సారాత్పరాం సత్కళాం !
ఈకారోర్ధ్వగతాభిబిందుసహితాం దివ్యార్కబింబాదృశాం !
ప్రాకాశాంశ విమర్శకార్థ సమయోగాధిష్ఠేతు సన్మంత్రతాం !
కామా సత్కళరూప ! సన్నుతవరా ! సిడ్నీపురీ శారదా !! 322.

(9-4-2005 ఉగాది శనివారం సాయంత్రం)

శా. సృష్టిప్రక్రియకార్యకారణగుణాస్పంధానశక్త్యాత్మికా !
కారుణ్యామృతవర్షశోభిత లసత్తారుణ్యధీరాకృతా !
రక్తార్కారుణవర్ణభాసిత సుమస్తేజోభిసంపన్నతా !
శ్రీమద్రాజకదంబసత్సుమప్రియా ! సిడ్నీపురీ శారదా !! 323.

(10-4-2005 ఆదివారం ఉదయం)

శా. శోభావిష్కర సత్యవాక్యభరితసౌందర్యసంపన్నతా !
పశ్యంతీతి చతుష్థితీస్య వరసంకల్పార్థ శబ్దాకృతా !
బ్రహ్మానందిత వాక్స్వరూపిణి ! మహావేదాంత సంచారిణీ !
కళ్యాణీ ! కరుణారసార్ద్రభరణీ ! సిడ్నీపురీ శారదా !! 324.

(10-4-2005 ఆదివారం సాయంత్రం)

శా. దృశ్యాదృశ్య సమస్తలోకభర మూలాధార చక్రస్థితా !
సర్వజ్జీవ చరాచరాత్మకగణాన్ సత్త్వాలశక్త్యాన్వితా !
రూపాత్మైక పరాత్పరాద్య జగతీకందా ! ముకుందా నుతా !
మాయారూపిణి ! విశ్వధారిణి మణీ ! సిడ్నీపురీ శారదా !! 325.

(11-4-2005 సోమవారం)

శా. దాక్షిణ్యం యభిమానసాంద్రకలితం జీవాన్ సదా పాలయా !
వాత్సల్యామృత హర్షవర్ష యమితోల్లాసాన్ సమాశ్వాసితా !
లోకానుద్ధరశక్తిమూల కరుణాసారా రసాసాగరా !
మాతృప్రేమ శుభానురాగ మహితా ! సిడ్నీపురీ శారదా !! 326.

(12-4-2005 మంగళవారం)

*శ్లో. కళావతీ కళాలాపా కాంతా కాదంబరీప్రియా !*
*వరదా వామనయనా వారుణీమదవిహ్వలా !!* 74

శా. సోమార్కాది సమస్తదైవత కళాపూర్ణా స్వరూపాధృతా !
జ్ఞానోద్దీపక రోచికాది సకలద్విద్యామృతారూపిణీ !
మంత్రాధిష్ఠిత శక్తిదైవతకళా సద్రూపకాధారిణీ !
ప్రజ్ఞాతీత కళావతీ ! భగవతీ ! సిద్ధీపురీ శారదా !! 327.

(13-4-2005 బుధవారం)

శా. చాతుష్షష్ఠికళాధిదైవత సదా స్తోత్రాణి సంకీర్తితా !
వేదజ్ఞాన సుధామృతాధిరససల్లాపా సుధీరర్చితా !
బ్రహ్మానందసదానుభవ్యద కళాలాపా ! సురాధీశ్వరీ !
మాధుర్యాన్వితభాషణా రసగుణా ! సిద్ధీపురీ శారదా !! 328.

(14-4-2005 గురువారం)

శా. ఆంతర్యాన్ పరబ్రహ్మతత్త్వ విలసద్విజ్ఞాన సందీప్తయా !
స్వాంతానంద నితాంతసంతత కృపాపారాంతరంగాన్మయా !
ఆంతర్యామిక దివ్యలక్షణ మహాకామేశ్వరాహ్లాదయా !
కాంతా ! శాంతరసానుభావమహితా ! సిద్ధీపురీ శారదా !! 329.

(15-4-2005 శుక్రవారం)

శా. భక్తానుగ్రహ లాలనా పరవశానందానుసమ్మోదినీ !
కాదంబస్సుమమాధురీ మధరసాస్వాదానుసంహ్లాదినీ !
వాగ్దేవీమధురానులాప యభిలాషాయోష సంభాషిణీ !
శ్రీకాదంబరి సత్ప్రియా ! వరమయా ! సిడ్నీపురీ శారదా !! 330.

(16-4-2005 శనివారం ఉదయం)

శా. శ్రేయోదాయక భద్రపూర్ణ శుభదాభీష్టాతు ప్రాసాదయా !
శిష్టేష్టాత్పరిపూరితా వరఫలా త్వత్పాద నిత్యాశ్రయా !
జ్ఞానాద్యజ్ఞకృతేతు సర్వభయతాత్రాయంతి వాంఛాలభేత్
భక్తాభీష్ఠఫలప్రదా ! సువరదా ! సిడ్నీపురీ శారదా !! 331.

(16-4-2005 శనివారం రాత్రి)

శా. వామార్థాన్వితదేహశోభిత భవాహర్షేతి సల్లోచనా !
వాత్సల్యామృతహాసపూరిత సులక్షణ్యేతు సద్వీక్షణా !
వామామార్గ సుగామినీ ! వరగుణీ ! చంద్రాత్మకా శక్తినీ !
వామా ! సోమలలామ ! వామనయనా ! సిడ్నీపురీ శారదా !! 332.

(17-4-2005 ఆదివారం మధ్యాహ్నం దుర్గాసప్తశతీ అనంతరం)

శా. ఖర్జూరత్ఫలసారప్రీతమనసా సానందతా పూర్ణతా !
బ్రహ్మజ్ఞాన సుదర్శనాత్పరవశా సల్లక్షణా సంస్థితా !
సాహస్రార సుధారసాప్రవహితశ్శక్త్యా నిమంత్రణ్యతా !
వారుణ్యై మదవిహ్వలా ! శుభకళా ! సిడ్నీపురీ శారదా !! 333.

(17-4-2005 ఆదివారం రాత్రి)

*శ్లో. విశ్వాధికా వేదవేద్యా వింధ్యాచలనివాసినీ !*
*విధాత్రీ వేదజననీ విష్ణుమాయా విలాసినీ !!* 75

శా. విశ్వత్కారణతత్పరా విభవతా ! విశ్వాని సృష్టింకరా !
విశ్వత్పాలనరక్షణాగుణయుతా ! విశ్వానితల్లీనయా !
రుద్రో విశ్వజనాధికా ప్రియకరా ! విశ్వాధికా కీర్తితా !
సర్వాధిక్య గుణాధిశోభితవరా ! సిడ్నీపురీ శారదా !! 334.

శా. శ్రీ చక్రాంతర దివ్యసౌధ సుగమద్వారా చతుర్వేదయా
చాతుర్విద్యసముద్భవా ప్రకటితా త్వత్‌శక్తి సంపన్నతా !
జ్ఞానాద్భాసిత వేదసారఘునతా సంవేదవేద్యాకృతా !
సౌభాగ్యాది సమస్తమంత్రవినుతా ! సిడ్నీపురీ శారదా !! 335.

శా. నాభ్యాంతర్మణిపూరచక్రవసినీ ! నానావిధైర్భూషణీ !
వైవస్వత్‌మనుకాల యంతర యశోదాగర్భసంజాతనీ !
శుంభద్దైత్య వినాశినీ ! గుణఖనీ ! వింధ్యాచలావాసినీ !
వ్యాఘ్రారోహిణి ! దైత్యదర్పదమనీ ! సిడ్నీపురీ శారదా !! 336.

(22-4-2005 శుక్రవారం)

శా. దిక్కుంభైర్యుత శైలరాజసహితా ధాత్రీ సదాపాలయాన్
సర్వస్సృష్టిసుపోషణాగుణమహేశ్వర్యాస్య ప్రేమాస్సుమా !
విశ్వద్రక్షణకారణాయుతగుణా వేదాంతదృగ్గోచరా !
శోభద్ధాత్రి ! విధాత్రి ! భక్తవరదే ! సిడ్నీపురీ శారదా !! 337.

శా. ఈశజ్ఞానసుశబ్దబ్రహ్మమహితాన్విశ్వాని సృష్ట్యాకృతాన్
సృష్టిర్నిర్వహణావిధాన కలితద్విజ్ఞానపూర్ణాన్వితాన్
నాదోత్పాదితవర్ణరూపవర వేదానంత విజ్ఞానయా !
జ్ఞానాద్రూపక సర్వవేదజననీ ! సిడ్నీపురీ శారదా !! 338.

శా. శూన్యం సుస్థిరభ్రామితం యువగుణం మాయాస్తు తల్లక్షణమ్
మాయాచేతన సృష్టిపాలనకళాపారీణ విష్ణుర్వరాన్
వ్యూహానీత భ్రమస్య మాయకరణాన్ త్వం విష్ణుమాయాఖ్యయా
సత్యాసత్యయతీతశక్తి నిలయా ! సిడ్నీపురీ శారదా !! 339.

శా. యోగిధ్యేయసుగమ్య సాధ్యకరణాద్వైశిష్ట్య శక్త్యాకృతా !
క్రీడప్రేరక సృష్టినిర్వహణ సల్లక్షణ్య ధీరాన్వితా !
నాడీమార్గక బ్రహ్మరంధ్ర కపటాచ్ఛేదేతి శక్తిత్వయా !
మాయామోహ విలాసినీ ! విలసనీ ! సిడ్నీపురీ శారదా !! 340.

(24-4-2005 ఆదివారం చైత్రపౌర్ణమి)

*శ్లో. క్షేత్రస్వరూపా క్షేత్రేశీ క్షేత్రక్షేత్రజ్ఞపాలినీ !*
*క్షయవృద్ధివినిర్ముక్తా క్షేత్రపాలసమర్చితా !!* 76

శా. వాంఛావాసన వాస సుస్థల శివత్తత్వాది సంకేతినాం
నామాద్విశ్రుతరూప సర్వజగతీ క్షేత్రేతు విఖ్యాతినాం
నానాక్షేత్ర పవిత్రదైవతవరాం క్షేత్రస్వరూపా ! శివా !
సర్వజ్జీవసమస్వరూప విభవా ! సిడ్నీపురీ శారదా !! 341.

శా. దేహాంతర్య యదృశ్యజీవయుత చైతన్యాధి శక్తిత్వయా !
పాంచద్భౌతికధర్మదేహ మదతత్తత్వాస్వరూపాత్మకా !
పుణ్యక్షేత్రమహత్వశక్తిదదతా ! పూర్ణానురాగాన్వితా !
క్షేత్రేశీ ! ఘనమంత్రరాశివిదితా ! సిడ్నీపురీ శారదా !! 342.

శా. చాతుర్వింశతి తత్త్వసంయుత వరక్షేత్రేతు విఖ్యాతయా
భోక్తారం యదితత్త్వవిజ్ఞపురుషం క్షేత్రజ్ఞయా నామకాః
అవ్యక్తస్థితకర్మకారణకృతం క్షేత్రజ్ఞశక్తిర్మయం
క్షేత్రక్షేత్రసమజ్ఞపాలిని గుణీ ! సిడ్నీపురీ శారదా !! 343.

శా. వృద్ధిర్నాశనదేహలక్షణయుతం ఆత్మానసంయోగతాం
భావానేకవికారకారణధృతం త్వల్లీలచిన్మాత్రకం
ఆత్మానంద శివస్వరూపిణి మహావిజ్ఞానవిద్వన్మణీ !
నిర్ముక్తా క్షయవృద్ధి భేదరహితా ! సిడ్నీపురీ శారదా !! 344.

శా. భూతానామధిరాజ ధీమహిత సర్వేశాస్తు సంపూజితా !
దేహక్షేత్రపురాధి యాత్మఘనపాలానీత సంకీర్తితా !
యజ్ఞద్వాటిక పాలనాధృతవరాన్ సంపూజితా ధీయుతా !
క్షేత్రాన్ పాలసమర్చితా ! గిరిసుతా ! సిద్ధీపురీ శారదా !! 345.

(29-4-2005 శుక్రవారం)

*శ్లో. విజయా విమలా వంద్యా వందారుజనవత్సలా !*
*వాగ్వాదినీ వామకేశీ వహ్నిమండలవాసినీ !!*      77

శా. అంతర్వర్గ నియంత్రణాధికృత సర్వాధిక్య శక్త్యాన్వితా !
సృష్టిత్కార్య సమాచరేణ సకలశ్రేయోనుసంధీయతా !
శారత్కాల దశమ్యరమ్యతిథియా మూహూర్తకాలాఖ్యతా !
దుష్టారిష్టమదాపహార విజయా ! సిడ్నీపురీ శారదా !! 346.

శా. అజ్ఞానాంధగుణాన్వికారకలితా ప్రజ్ఞానరూపాయుతా !
నిత్యన్నూతనసత్త్వలక్షణవరాలంకార సంశోభితా !
సౌభాగ్యాధిక సర్వశోభనవరాన్ ప్రాసాదసమ్మోదితా !
శుద్ధజ్ఞానప్రభావభాస విమలా ! సిడ్నీపురీ శారదా !! 347.

శా. ధైర్యోత్సాహసమన్వితా సురవరాధ్యక్షేణ సంపూజితా !
రాజేంద్రాది సుపాలవందిత మహాశక్త్యేవ సంపన్నతా !
త్రైమూర్త్యాద్యమరార్చితాంఘ్రియుగళా ! సర్వేస్సదాపూజితా !
వంద్యా ! నందితభావరాగహృదయా ! సిడ్నీపురీ శారదా !! 348.

శా. జ్ఞానాద్యజ్ఞ జపాధికాన్విత బుధశ్రేష్ఠైన సద్వందనా
ల్లక్షణ్యాధృత శీలశోభితజనాన్ వాత్సల్య సమ్మానితా !
సర్వజ్జీవన రక్షణాధిగుణ సత్త్వశ్శీల సంశోభితా !
వందారుజ్జనవత్సలా ! శుభఫలా ! సిడ్నీపురీ శారదా !! 349.

(6-5-2005 శుక్రవారం)

శా. శబ్దాస్యాం జననీత్వ వాగ్వధిపతే ! సువ్యక్త భావాన్వితే !
సద్యఃప్రేరణ కారణాకృతవిధం కార్యేణ సాఫల్యతాం !
వాక్చాతుర్విధరూపకా ప్రకటితాన్ విజ్ఞానవాగ్వాదినీ !
సర్వే భక్తజనానురంజనకరీ ! సిడ్నీపురీ శారదా !! 350.

శా. యా ఏకాదశరుద్రముఖ్యవినుతా ! యావామదేవప్రియా !
దేహాంతర్యుతవామభాగజనితా వాగ్దేవతామూర్తయే !
సౌందర్యాన్వితకేశభారముఖచంద్రాలంకృతా ! శ్రీయుతా !
చిద్భాసాకృత వామకేశి ! వరదే ! సిడ్నీపురీ శారదా !! 351.

శా. శ్రీచక్రాంతర యగ్నిరూప వర నిత్యాదేవతారక్షితా !
జ్వాలామాలపరీవృతా ! రవినిభా మార్తాండమధ్యస్థితా !
స్వాధిష్ఠానక చక్రమండల శుభానందేతి సద్వాసితా !
వహ్నిర్మండలవాసినీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 352.

(13-5-2005 శుక్రవారం)

*శ్లో. భక్తిమత్కల్పలతికా పశుపాశవిమోచనీ !*
*సంహృతాశేషపాషండా సదాచారప్రవర్తికా !!* *78*

శా. జ్ఞానార్తాది చతుర్విధాతి ఘనభక్తానుగ్రహోశాలినీ !
సత్త్వరాజసతామసాది త్రిగుణోపేతాది భక్తప్రియా !
దాస్యం సఖ్యనివేదనాది నవభక్తాగ్రేసరాన్ ప్రీయతా !
భక్తశ్రేష్ఠ సుకల్పవృక్షలతికా ! సిద్దీపురీ శారదా !! 353.

శా. విద్యాజ్ఞానవిహీవబంధన విమోచ్యాసక్త శోభంకరీ !
పాశాబంధిత సర్వజీవ భవబంధన్ముక్తి శక్తింకరీ !
మాయాజీవన దుఃఖభోగ పశుపాశన్మోచనీ ! పాలినీ !
సర్వక్లేశనివారిణీ ! గుణమణీ ! సిద్దీపురీ శారదా !! 354.

(20-05-2005 శుక్రవారం)

శా. సద్ధర్మవ్యతిరిక్తభావనకరాన్ సంహారశక్త్యాద్భుతా !
వేదాన్నిందిత దుష్టచేష్టధృతరూపాన్ దైత్యసంహారకా !
దుర్మార్గాహృతతేజ ! సంహృతధృతాయాశేషపాషండకా !
శిష్టరక్షణశక్తిరూపమహితా ! సిడ్నీపురీ శారదా !! 355.

శా. వేదోబద్ధ సుసాంప్రదాయ వరసద్వ్రతేతు ప్రోత్సాహితా !
శిష్టాత్కృత్య ప్రమాణవర్తనజనాన్ సప్రేమయా పాలయా !
నిత్యస్సత్య శ్రుతిర్విచారగుణ సాధుల్లోక సంప్రీతయా !
సద్వ్యాచారప్రవర్తికా ! గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 356.

(23-05-2005 సోమవారం వైశాఖపౌర్ణమి)

*శ్లో. తాపత్రయాగ్నిసంతప్తసమాహ్లాదనచంద్రికా !*
*తరుణీ తాపసారాధ్యా తనుమధ్యా తమోపహా !!* 79

శా. ఆధ్యాత్మాదిక తాపశోషిత మనోల్లాసా సుధావర్షిణీ !
జీవక్షేమ ప్రభావ సత్త్వగుణ విశ్వశ్శాంతి సంపోషిణీ !
యా తాపత్రయ యగ్నితప్త సమయాహ్లాదా శరశ్చంద్రికా !
కళ్యాణీ ! కరుణానివేశ భరణీ ! సిద్ధీపురీ శారదా !! 357.

శా. సత్యానంత నిరంతశక్తియుత మాహేశాన్మనోహారిణీ !
ధృత్యాతీత సమస్తసద్గుణగణాలంకార సంహర్షిణీ !
నిత్యా షోడశవర్ష యౌవనభరా దర్పేణ సంశోభినీ !
కృత్యానంద శుభాభివృద్ధి తరుణీ ! సిద్ధీపురీ శారదా !! 358.

శా. ఆహోరాస్సమవర్తతాన్ నియమబద్ధానీత మౌనీశ్వరాన్
ద్వంద్వాతీత త్రికర్మశుద్ధిచరితాన్ సౌజన్య యోగీశ్వరాన్
ఏకాగ్రేణతు చిత్తవృత్తి విధృతా బ్రహ్మైక్యయత్తాపసా
రాధ్యా ! సద్వరబోధ్యప్రజ్ఞఘనతా ! సిద్ధీపురీ శారదా !! 359.

శా. సౌందర్యాకృత దేహలక్షణ కృశాన్మధ్యేతు సంశోభితా !
శ్రీచక్రం శివశక్తి సంగమనుతం తన్మధ్యసంవాసితా !
సర్వజ్జీవ హృదంతవర్తిత సుషుమ్నా శక్తిప్రాభావితా !
శ్రీవిద్యా ! తనుమధ్య శోభితఘనా ! సిద్ధీపురీ శారదా !! 360.

శా. కాలాంతప్రళయాంధకారశమనః చైతన్య సృష్టింకరీ !
అజ్ఞానాంధవినాశతత్త్వమహిత జ్ఞానాస్తుదీప్తింకరీ !
దుర్గర్వాంధప్రణాశ శిష్టగుణ సత్త్వాధీత సంపత్కరీ !
ఆహంకార తమోపహా ! శుభవహా ! సిడ్నీపురీ శారదా !! 361.

(27-05-2005 శుక్రవారం)

*శ్లో. చితి స్తత్పదలక్ష్యార్థా చిదేకరసరూపిణీ !*

*స్వాత్మానందలవీభూతబ్రహ్మాద్యానందసంతతిః !!* *80*

శా. విశ్వజ్ఞాన సమాగమాధిగుణ ప్రజ్ఞానీత ధీరన్మణీ !
సర్వజ్జీవక సాక్షిభూతవర చైతన్యాత్మకా రూపిణీ !
బ్రహ్మజ్ఞానప్రసారిణీ ! సకల విజ్ఞానాంత సంచారిణీ !
చిత్యైర్నామ ప్రసిద్ధ సిద్ధిమహితా ! సిడ్నీపురీ శారదా !! 362.

శా. ఈశానీశ్వరియోగమాత్రక పదార్థామూల సర్వాత్మకా !
మాహావాక్య సమర్థతత్త్వమహతా సర్వజ్ఞ ప్రామాణికా !
వేదజ్ఞానప్రమాణ తత్పద సులక్ష్యార్థా ! సమర్థాన్వితా !
మాహామంత్రప్రయోజనా ! సురఘునా ! సిడ్నీపురీ శారదా !! 363.

శా. చైతన్యాత్మక తత్త్వసార గుణరూపాతీత శక్త్యాత్మికా !
విజ్ఞానామృతమాధురీరసఝురీ సద్వర్ష హర్షాత్మికా !
నిత్యస్సత్యసునిర్మలాకృత సదానందాభివర్షాత్మికా !
చిద్యేకారసరూపిణీ ! గుణమణీ ! సిడ్నీపురీ శారదా !! 364.

శా. విశ్వస్సృష్టికృతేన పాలన ప్రమోదానీత మాన్యాన్వితా !
జీవద్దేవపిపీలికాది సకలానందానుభావాన్వితా !
స్వాత్మానందలవీప్రభూతఘనబ్రహ్మానంద యస్సంతతిః !
ఆనందాంబుధిలాహిరీ విహరిణీ ! సిడ్నీపురీ శారదా !! 365.

(3-6-2005 శుక్రవారం)

*శ్లో. పరా ప్రత్యక్చితీరూపా పశ్యంతీ పరదేవతా !*
*మధ్యమా వైఖరీరూపా భక్తమానసహంసికా !!* *81*

శా. శబ్దాధారగుణాధిసృష్టి సుకరవ్యక్తైక నాదాకృతా !
అవ్యక్తాధృత బ్రహ్మణా ప్రణవనాదోపాధి సత్యస్థితా !
సాహస్రారకచక్రమూల విలసద్వాగీశ్వరీ దేవతా !
బ్రహ్మతత్త్వవరానుభూతిద పరా ! సిడ్నీపురీ శారదా !! 366.

శా. స్వాత్మాభావ పరాధిదైవత మహావిజ్ఞానరూపాన్వితా !
ఆత్మజ్ఞానప్రభావ భాసిత పరానందాభిసంపన్నతా !
బాహ్యాభ్యంతర సత్యశోభిత పరావాగర్థ పూర్ణత్వతా !
ప్రత్యక్చిత్యధిరూప! తాపహరణా! సిడ్నీపురీ శారదా !! 367.

శా. సర్వం పశ్యతి సత్త్వమేవకరణానుత్తీర్ణ ప్రఖ్యాతినా !
శబ్దాలంకృత వాక్స్థితీమహిత సత్సంకల్ప ప్రాభావితా !
షట్చక్రాంతర మాతృకాఖ్య వరవర్ణాధీత సద్భాసితా !
పశ్యంతీ ! ద్వితయస్థితీ ! బుధనుతీ ! సిడ్నీపురీ శారదా !! 368.

శా. సర్వానుత్తమ సూక్ష్మరూప వరదైవాతీత శక్త్యాత్మికా !
ధ్యేయన్మాత్ర సురూపిణీ ! సుమనసధ్యానేవ దైవాత్మికా !
వేదశ్శాస్త్రమయా ! త్వమేవ సకలద్విజ్ఞానరూపాత్మికా !
శ్రీమాతా ! పరదేవతా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 369.

(10-6-2005 శుక్రవారం)

శా. పశ్యంతీ స్వరవైఖరీ సమవరామధ్యేన తిష్ఠస్సదా
స్థూలన్నాపి నసూక్ష్మయా స్ఫుటతరా వాగ్రూపముత్తీర్ణతా !
అంతస్సంవృత భావమూలక సదామధ్యేస్థితా మధ్యమా !
వాక్స్థానాధిప శక్తిసంయుతవరా ! సిడ్నీపురీ శారదా !! 370.

శా. స్పష్టోచ్చారిత వాక్స్వరూపవిదితా సువ్యక్తభావాకృతా !
చత్వారాకృతవాక్పదాని విదుషా వాచోపనిష్యాస్తదా
బ్రహ్మజ్ఞానప్రభావ వాగ్విధసుధాసారా ప్రభారాజితా !
గౌరీ ! వైఖరిరూప ! వాక్సుధరసా ! సిడ్నీపురీ శారదా !! 371.

శా. నాదబ్రహ్మమయీ ! మనోవిహరిణీ ! వాగీశ్వరీ రూపిణీ !
జ్ఞానజ్ఞేయ తదేకరూప హృదయస్థిత్యేతి బ్రహ్మణినా !
యోగీంద్రాన్ మనసాధివాస ఘనమంత్రాకార సంభావితా !
భక్తాన్మానసహంసికా ! గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 372.

(12-6-2005 ఆదివారం)

*శ్లో. కామేశ్వరప్రాణనాడీ కృతజ్ఞా కామపూజితా !*

*శృంగారరససంపూర్ణా జయా జాలంధరస్థితా !!* *82*

శా. సృష్టిత్పాలన జీవనాలయగుణ శ్శర్వాన్మనోహారిణీ !

సూక్ష్మాకారక శక్తిసంఘటిత నాడీమధ్య సంచారిణీ !

సోకామాయత వేదసారవిదిత ధ్గర్వాంధ నిర్వారిణీ !

శ్రీ కామేశ్వరప్రాణనాడి ! జననీ ! సిడ్నీపురీ శారదా !! 373.

శా. ప్రాణాన్మానసకాయవాచక కృతాన్నిత్యే స్వసంజ్ఞత్వయా

చంద్రార్కగ్రహ సాక్షిణేన సతతం సర్వం సమజ్ఞాతయా

కర్మణ్యార్థఫలప్రదాత్రు కరుణాధీశా ! కృతజ్ఞాకృతా !

సర్వజ్జీవసదాభిరక్షణగుణా ! సిడ్నీపురీ శారదా !! 374.

శా. సృష్ట్యాదిన్ తవపూజనే బహువిధా సంకీర్తనే శంకరా

కామాత్ప్రేరణ కర్తయేవ తవ పాదాంభోజ సంప్రార్థితా !

ధర్మార్థాది సమస్త వాంఛితప్రదా ! ధర్మాన్ సదా రక్షితా !

సర్వాభీష్టద ! కామపూజిత! ధృతా ! సిడ్నీపురీ శారదా !! 375.

(17-6-2005 శుక్రవారం)

శా. కోణశ్శీర్షదళా నవావరణ శ్రీ చక్రస్య మధ్యస్థితా !
భావోల్లాస రసాధిరాజ హృదయాంతర్యా రసాభాసురా !
ద్వాదశ్యాద్దళపద్మవాసిని వరత్రైలోక్య సమ్మోహినీ !
శృంగారారసపూర్ణమోదమహితా ! సిద్దీపురీ శారదా !! 376.

శా. సత్కార్యాణి సుభావనాకృత సదా సర్వం జయం దద్యతా !
భక్తిజ్ఞానప్రదాత్రు మోక్షవరదా ! సర్వత్ర శోభంకృతా !
మృత్యుర్నాశని సర్వశక్తిమహితా ! సర్వాధిపత్యాధృతా !
ఆత్మజ్ఞానమయా! సదా ఘన జయా! సిద్దీపురీ శారదా !! 377.

శా. వాగ్బీజాగ్ని సమప్రభం సురపదం హృత్పంకజాంతస్థితం !
శ్రీ చక్రాంతర కోణయుగ్మ విలసస్వాహాస్రపీఠస్థితం !
ఆజ్ఞాచక్రహృదంతరే నివసతా ! జాలంధరా సుస్థితా !
రుద్రాత్మాయుత శక్తిపూర్ణమహితా ! సిద్దీపురీ శారదా !! 378.

(21-6-2005 మంగళవారం జ్యేష్ఠపౌర్ణమి)

*శ్లో. ఓడ్యాణపీఠనిలయా బిందుమండలవాసినీ !*

*రహోయాగక్రమారాధ్యా రహస్తర్పణతర్పితా !!* *83*

శా. శ్రీ చక్రాంతరకేంద్రసంస్థిత త్రికోణానీత పీఠస్థితా !
దేహాంతర్య సుధీరశక్తినిలయశ్చక్రే సదా వాసితా !
యోగిధ్యానమనోవికాస వరదా ! యానందసిద్ధిప్రదా !
ఓడ్యాణాఖ్యక పీఠమధ్యనిలయా ! సిడ్నీపురీ శారదా !! 379.

శా. సర్వన్మాతృకవర్ణపూర సకలశ్చక్రాస్య తత్కారణాన్
బ్రహ్మారంధ్రసమీపమండల సదానందేతు సంవాసినీ !
కామేశ్వర్యమనోనురాగనిలయా పూర్ణామృతాస్వాదినీ !
బిందున్మండలవాసినీ ! ధృతగుణీ ! సిడ్నీపురీ శారదా !! 380.

(24-06-2005 శుక్రవారం)

శా. అంతశ్శక్తివిజాగృతాన్వితవరాగ్నీకర్మహోమాన్ కృతా
ద్యాగాజ్ఞానవిశేషకర్మహరతే మోక్షంతు సంప్రాప్తయా
సాహస్రార సమర్చయౌగిక రహోయాగక్రమారాధ్యయా
అంతర్యాగసమర్చ మోక్షవరదా ! సిద్ధీపురీ శారదా !! 381.

శా. తాదాత్మ్యావృత మానసాంతర సదాద్యజ్ఞేన కర్మక్షయం
జ్ఞానాగ్నిహుత పుణ్యపాపచయ హోమాన్ కృత్య శుద్ధాత్మనాం
శ్రీ చక్రార్చనయోగిమానస రహస్తర్పేణసంతర్పితా !
ఆత్మజ్ఞానవివేకతత్త్వ వరదా ! సిద్ధీపురీ శారదా !! 382.

(1-07-2005 శుక్రవారం)

*శ్లో. సద్యఃప్రసాదినీ విశ్వసాక్షిణీ సాక్షివర్జితా !*

*షడంగదేవతాయుక్తా షాడ్గుణ్యపరిపూరితా !!* *84*

శా. నిత్యం తత్క్షణ సర్వసిద్ధిఫలదా ! భక్తాన్ సదా పాలయా !
ఆధారాంతర శక్తిజాగృత సహస్రారామృతా సిద్ధిదా !
జీవప్రజ్ఞ శివాయనుజ్ఞలయినా సద్యఃప్రసాదిన్యతా !
బ్రహ్మానందవరప్రసాదఘనతా ! సిడ్నీపురీ శారదా !! 383.

శా. విశ్వత్కారణ సృష్టిపాలన తవాలీనేతు రక్షస్సదా
అంతర్యాగకృతేతు యోగిమనసానందాభిసాక్షీకృతా !
సర్వత్కార్యవిలోకనావరమహాశక్త్యైతు సంపన్నతా !
విశ్వస్సాక్షిణి ! సర్వసద్గుణమణీ ! సిడ్నీపురీ శారదా !! 384.

శా. విశ్వానంతసధర్మకర్మణి ఘనస్సాక్షిణ్య శక్తిత్వయా !
అద్వైతాకృత సర్వసృష్టి సమతావీక్షేతు లక్షణ్యయా !
యోగీన్మానససిద్ధసాధన మహానందాని సంధీయతా !
సాక్షిర్వర్జిత ! యోగసత్ఫలకృతా ! సిడ్నీపురీ శారదా !! 385.

(8-07-2005 శుక్రవారం)

శా. నిత్యామ్నాయవరాయుధావరణ దైవశ్రేష్ఠితావేష్టితా !
నేత్రశ్రోత్రశిఖాశిరత్కవచయా హృద్యంగసంయుక్తయా
శిక్షావ్యాకృతకల్పఛందసనిరుక్తా జ్యౌతిషాకీర్తితా !
షాడంగావరదేవయుక్తఘనతా ! సిడ్నీపురీ శారదా !! 386.

శా. వైరాగ్యాన్ సమతా ముముక్షు నియమద్దానాది లక్షణ్యతా
ఐశ్వర్యం యశ శ్రీ సువీర్య వరవిజ్ఞాన ద్విరాగిణ్యతా !
షట్కర్మాచరణాని సర్వగుణసంశోభిత్వ సంపన్నతా !
షాడ్గుణ్యాన్ పరిపూరితా ! బుధనుతా ! సిడ్నీపురీ శారదా !! 387.

(15-07-2005 శుక్రవారం)

*శ్లో. నిత్యక్లిన్నా నిరుపమా నిర్వాణసుఖదాయినీ !*
*నిత్యాషోడశికారూపా శ్రీ కంఠార్ధశరీరిణీ !!* 85

శా. నిత్యాదేవతసిద్ధనామవినుతా ! నిర్వాణముద్రాన్వితా !
సంతత్యాదరణాధికా కరుణతా విశ్వాన్ సదా వీక్ష్యతా !
భక్తానుగ్రహ భుక్తిముక్తివరదా ! సర్వాన్ సదా పాలయా !
నిత్యక్లిన్న ! యభిన్నసాంద్రకరుణా ! సిడ్నీపురీ శారదా !! 388.

శా. కందర్పాన్మదనాశ సుందరనిధీ ! కారుణ్యవారాన్నిధీ !
ధైర్యోత్సాహ సమర్థవీర్యబల శౌర్యాత్సుక్య యంభోనిధీ !
ఏకంమే ద్వితయం తమేకవిదితద్విజ్ఞానపాథోనిధీ !
సర్వల్లక్షణ ధీనిధీ ! నిరుపమా ! సిడ్నీపురీ శారదా !! 389.

శా. బ్రహ్మానందమహానుభూతివరదా ! వైరాగ్యసిద్ధిప్రదా !
కర్మానుక్రమసద్వరప్రద పరబ్రహ్మేతు యానందయా !
దేహాంతే ఘనమోక్షదాయిని ! యనంతానందసంధాయినీ !
నిర్వాణస్సుఖదాయినీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 390.

(21-07-2005 గురువారం ఆషాఢపౌర్ణమి)

శా. శ్రీ కామేశ్వరి సర్వమంగళ మహానిత్యేతి శర్వత్కళా !
తత్కాంత్యైక విభూతిపూర్ణకలితా సాదాఖ్య విద్యుత్కళా !
శ్రీ చక్రార్చన నిత్యతృప్త వర శోభామాన సంపత్కళా !
నిత్యాషోడశికాఖ్యరూప సకళా ! సిద్దీపురీ శారదా !! 391.

శా. కామేశస్య విమర్శితాంశ ఘనశక్తిర్వ్యాప్త శర్వాత్మికా !
వాగర్థాకృత దేహాశోభిత కులశ్రీ విద్య మూలాత్మికా !
యాసృష్ట్యా పరమాణుపూరిత శివశ్శక్త్యైతు సర్వాత్మకా !
శ్రీ కంఠార్ధశరీరిణీ ! గుణమణీ ! సిద్దీపురీ శారదా !! 392.

(22-07-2005 శుక్రవారం)

*శ్లో. ప్రభావతీ ప్రభారూపా ప్రసిద్ధా పరమేశ్వరీ !*
*మూలప్రకృతిరవ్యక్తా వ్యక్తావ్యక్తస్వరూపిణీ !!* *86*

శా. కోట్యర్కప్రతిభాసమానిత ప్రహృష్టానీత భాస్వత్కరా !
ప్రాకామ్యావరణాధిదైవత వశిన్యాధీత వాగ్దేవతా
న్నిత్యం త్వత్పదసేవనాత్పరతరాన్ తేజోమయా చిన్మయా !
స్వప్రాకాశ ప్రభావతీ ! శివసతీ ! సిడ్నీపురీ శారదా !! 393.

శా. వేదజ్ఞానప్రపూర్ణకాంతికలితా ప్రజ్ఞానధీరాన్వితా !
విద్యుల్లేఖసహస్రకోటిసదృశా ! వేదాంతదృగ్గోచరా !
చంద్రార్కారుణపూర్ణమండిత ప్రభారూపా ! శుభామూర్తయా !
అష్టస్సిద్ధిప్రదాధిదైవతవరా ! సిడ్నీపురీ శారదా !! 394.

శా. సర్వజ్జీవయహంకృతాధి ఘనరూపాధిక్య విఖ్యాతయా !
చైతన్యాత్మకశక్తిసంయుత మహాబుద్ధేతు ప్రఖ్యాతయా !
శ్రీ విద్యాయధిరూపశోభిత ప్రభాభాస్వత్ ప్రసిద్ధాఖ్యయా !
సర్వోన్నత్య ప్రసిద్ధసిద్ధివరదా ! సిడ్నీపురీ శారదా !! 395.

శా. సర్వస్సృష్టికృతాలయాధిపగుణా సర్వోత్తమ శ్రీ కరీ !
బ్రహ్మేంద్రాది సురాధిపా వినుత శక్త్యాధిక్య శోభంకరీ !
బ్రహ్మానంద ప్రభాప్రపూర్ణ విలసత్ చైతన్యదీప్తింకరీ !
హ్రీంకారీ ! పరమేశ్వరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 396.

శా. ఆహంకార మనఃప్రవృత్తియుత పంచదృూత ప్రాకృత్యయా
యాదిప్రాకృతిశక్తిభూతమహితా సర్వాంతరా వ్యాపితా !
బ్రహ్మాండాంతర మాయరూప మహత త్తత్వాధిశక్త్యైర్యుతా !
మూలప్రక్కృతినామ సర్వవినుతా ! సిద్ధీపురీ శారదా !! 397.

శా. ఆద్యంతారహితా సమర్థసహితా చైతన్యసంశోభితా !
సర్వవ్యాపక ఇంద్రియాన్నవిదితా ! యస్పష్టరూపాయుతా !
సౌషుమ్న్యాత్మకదేహసంస్థితవరశ్శక్త్యైతు సంపన్నతా !
అవ్యక్తా ! గుణభావసక్తకలితా ! సిద్ధీపురీ శారదా !! 398.

శా. అవ్యక్తేన మహత్త్వ తత్త్వజనితా ! తత్తేన వ్యక్తాకృతా !
మాహేశ్వర్యయుతా ! వికాససకలవ్యక్తేనపూర్ణాయుతా !
కార్యత్కారణరూపసంయుత సదావిశ్వాని సత్పాలకా !
వ్యక్తావ్యక్తసురూపిణీ ! సురమణీ ! సిద్ధీపురీ శారదా !! 399.

(29-07-2005 శుక్రవారం)

(31-07-2005 నుండి 22-08-2005 వరకు ఉత్తరభారత యాత్ర సందర్భంగా పద్యాలు చెప్పలేదు.)

*శ్లో. వ్యాపినీ వివిధాకారా విద్యావిద్య స్వరూపిణీ !*

*మహాకామేశనయనకుముదాహ్లాదకౌముదీ !!* *87*

శా. త్రైగుణ్యాత్మక సర్వసృష్టివివృతా ! సర్వాంతరా విస్తరా !
ఆత్మజ్ఞానసమస్తజీవవిదితా ! చైతన్యరూపాన్వితా !
ప్రాకాశాత్మక సర్వవిశ్వవినుతా ! బాహ్యాంతరా వ్యాపినీ !
విశ్వవ్యాపకశక్తి లక్షణయుతా ! సిడ్నీపురీ శారదా !! 400.

శా. వైవిధ్యాకృత సృష్టికార్యకరణా ! తత్ సృష్టిపూర్ణస్థితా !
సర్వస్థావర జంగమాత్మక గుణారూపేణ సద్భాసితా !
బ్రహ్మాండాంతర సర్వజీవ వివిధాకారా ! దయాసాగరా !
పంచావింశతి తత్త్వరూపమహితా ! సిడ్నీపురీ శారదా !! 401.

శా. వ్యక్తాకార విభిన్నరూపకలితం నామాన్యవిద్యాద్గుణాః !
విశ్వాంతర్య సమస్థితాధిగుణ సర్వాతీత విద్యాఖ్యయా !
సంసారార్ణవతారకా వరమహామంత్రేణ సంకీర్తయా !
విద్యావిద్యసురూపిణీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 402.

శా. సృష్ట్యానందకరా మహేశ్వరమనోల్లాసానుసంధాయినీ !
శారత్కాలశశాంకకాంతిపులకాన్ యిందీవరస్సామ్యతాన్
మాహాకామసురేశనేత్ర కుముదాహ్లాదేతి తత్కౌముదీ !
జిజ్ఞాసామితమోక్షదాయకగుణా ! సిడ్నీపురీ శారదా !! 403.

(26-08-2005 శుక్రవారం)

*శ్లో. భక్తహార్దతమోభేదభానుమద్భానుసంతతిః !*
*శివదూతీ శివారాధ్యా శివమూర్తి శ్శివంకరీ !!* *88*

శా. అజ్ఞానాంధవినాశినీ ! సుజనతా ప్రజ్ఞాన సంపద్గుణీ !
దుర్గర్వాది మదాంధకార నిహతాన్ భక్తిర్ దృఢాధీయతాన్
భక్తాహార్దతమోవిభేద ఘనభానూమత్ ప్రభాన్ సంతతిః
జ్ఞానోద్దీపిక దేశికా ! గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 404.

శా. యోగస్సాధనతత్త్వసార శివభక్తానంద సంపత్ప్రదా !
ప్రజ్ఞారోహణ సర్వశక్తిధృత సాహస్రార భవ్యాన్వితాన్
సర్వశ్శాస్త్రవిచారసార శివదూతీకృత్య దైత్యార్దినా
సత్యజ్ఞానద ! నిత్యమంగళప్రదా ! సిడ్నీపురీ శారదా !! 405.

శా. సత్సంకల్పకృతేతి కార్యకరణా చిత్తప్రవృత్తించయా
శక్తిత్వం సకలాగమాదివినుత శ్శర్వేణ సంకీర్తయా !
సర్వస్తోత్ర సషోడశీవరమహామంత్రే శివారాధ్యయా !
శ్రీ మాతా ! భువనేశ్వరీ ! సురవరీ ! సిడ్నీపురీ శారదా !! 406.

శా. అవ్యక్తాద్భుత శర్వరూప సగుణా వ్యక్తేతి మూర్తిత్వయా !
శోభానీత ప్రభావిభావ శుభసర్వాంగాణి సౌందర్యయా !
బిందున్మాత్ర సదాశివాయుత త్రికోణాంతర్య శక్తిత్వయా !
సత్కీర్తి ! శివమూర్తి ! శర్వవినుతా ! సిడ్నీపురీ శారదా !! 407.

శా. యోగస్సాధక బ్రహ్మభావన ప్రపూర్ణధ్యాన సంపన్న స
ద్బ్రహ్మైక్యానుభవాన్ లభంతి సుజనాభీష్టాభిసిద్ధ్యంతునా
సౌషుమ్న్యాధృత దివ్యశక్తిమహితా ! సర్వైశ్శుభం దద్యతా !
కాంతిక్షాంతి శివంకరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 408.

(02-09-2005 శుక్రవారం)

శ్లో. శివప్రియా శివపరా శిష్టేష్టా శిష్టపూజితా !
అప్రమేయా స్వప్రకాశా మనోవాచామగోచరా !! 89

శా. అన్యోన్యాత్మకదేహతత్త్వ పురుషప్రాక్కృత్య సంయోగయా !
విశ్వాధీశమనోనురాగకలితా ! విశ్వేశ్వరారాధ్యయా !
ప్రేమైకాకృత మంగళాకర సదా సత్కార్యసంప్రీతయా !
మాహామాయ ! శివప్రియా! వరమయా ! సిడ్నీపురీ శారదా !! 409.

శా. బ్రహ్మజ్ఞానసదాశివస్య పరమల్లక్ష్యాత్మకా శోభితా !
యా మాహేశ్వరశక్తిమూలఘనతా సామర్ధ్యసమ్మానితా !
భక్తిధ్యానతపోనియమ్యపరమోత్కృష్టేన సంసేవితా !
ధీరాకారసుధీవరా ! శివపరా ! సిడ్నీపురీ శారదా !! 410.

శా. వేదాధ్యాయిక సత్ప్రవర్తక సదాచారేణ శిష్టాఖ్యయా
తత్శిష్టాత్కృత కార్యసాఫలకృతా సంతోషిత స్వాంతయా !
ఇష్టాద్యజ్ఞ పవిత్రకార్యసఫలా యానందసమ్మోదితా !
శిష్టేష్టా ! వరరూపశోభితగుణా ! సిడ్నీపురీ శారదా !! 411.

శా. సత్కర్మాధృత సజ్జనస్య మనసా వాచే సుసంభావితా !
బ్రహ్మానందమహామనీష హృదయే సంతిష్ఠ సంతుష్టయా
నిశ్చాంచల్యమనోవినిగ్రహవరాస్సంసేవితా పూజితా !
సౌజన్యాధికశిష్టపూజితవరా ! సిడ్నీపురీ శారదా !! 412.

(9-9-2005 శుక్రవారం)

శా. ప్రామాణ్యాదవతీత సద్గుణగణాలంకార సంశోభితా !
సత్యంజ్ఞానమనంతశక్తిమహితాన్ బ్రహ్మాత్మసల్లక్షణా !
సర్వజ్జీవక సాక్షిభూతవర విజ్ఞానాత్మకా తేజసా !
సత్త్వాసాదయ ! యప్రమేయ ! యభయా ! సిడ్నీపురీ శారదా !! 413.

శా. యద్భాసా రవిచంద్ర యగ్నిరుచిర జ్యోతిస్వరూపాత్మకా !
తత్కాంతిర్విలసేన సర్వజగతీభాస స్వశక్త్యాత్మకా !
చైతన్యాన్విత ధీస్వరూపక యఖండానంద తత్త్వాత్మకా !
స్వప్రాకాశ ! సమగ్రశక్తిమహితా ! సిడ్నీపురీ శారదా !! 414.

శా. అవ్యక్తత్వ మహత్త్వహంకృత మనస్సృష్టేతి తన్మాత్రకా !
వ్యక్తాతీత గుణప్రభావిలసితా ! వాగింద్రియా శక్తిదా !
త్రిస్థిత్యాంతరవైఖరీధృత మనోవాచామగోచారయా !
జ్ఞానశ్చక్షు దృగోచరా ! శుభకరా ! సిడ్నీపురీ శారదా !! 415.

(16-9-2005 శుక్రవారం)

*శ్లో. చిచ్ఛక్తిశ్చేతనారూపా జడశక్తి ర్జడాత్మికా !*

*గాయత్రీ వ్యాహృతి స్సంధ్యా ద్విజబృందనిషేవితా !!   90*

శా. చైతన్యాకృత సర్వదేహనిలయా ప్రజ్ఞాప్రభావాత్మకా !
విజ్ఞానాన్విత జీవభావన మనోవాగర్థశక్త్యాత్మకా !
ఆనందామృతహర్షవర్ష పరమాత్మారూప నిత్యాత్మకా !
చిచ్ఛక్తీ ! యఖిలాండకోటిజననీ ! సిడ్నీపురీ శారదా !! 416.

శా. చిచ్ఛక్త్యస్య సుధర్మ సద్గుణకళారూపాన్ సదా చేతనాన్
సాదాఖ్యాదికళాధివాసనుత సాహస్రార సమ్యక్స్థితాన్
జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థరహితా చైతన్యశక్త్యాకృతా !
సర్వజ్ఞానప్రమాణధీర సగుణా ! సిడ్నీపురీ శారదా !! 417.

శా. బాహ్యప్రేరణరాహితాస్థితి జడత్వాధారభూతాత్మికా !
నైశ్చల్యస్థిత చిత్తవృత్తి దదతా నైర్మల్య చిత్తాన్వితా !
చైతన్యాత్పర లక్షణాన్విత విమర్శాంశా సమీక్షీకృతా !
ధీశక్తీ ! జడశక్తి చేతనకృతా ! సిడ్నీపురీ శారదా !! 418.

శా. విశ్వస్సృష్టిపదార్థసత్యగుణ యంతర్యాత్మరూపాత్మకా !
చిచ్ఛక్తి ర్జడశక్తి యోగమహితం సర్వేజగల్లక్షణాన్
నామారూపగుణాన్వితం ప్రకృతయా యానందబ్రహ్మాత్మయా
తత్ప్రకృత్యధిపా ! జడాత్మికవరా ! సిడ్నీపురీ శారదా !! 419.

(17-9-2005 శనివారం భాద్రపదపౌర్ణమి)

శా. సర్వోత్కృష్టమహత్త్వమంత్రయధిపా ! తేజోమయా దైవతా !
స్థూలస్సూక్ష్మక శక్తిసంయుత మహామంత్రాధిరూపాత్మకా !
గాయంతాం యది త్రాయతే బుధజనాన్ మంత్రస్వశక్త్యాత్మకా !
గాయత్రీ ! ద్విజపూజితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 420.

శా. వేదోచ్చారణమూలశక్తిధృత సర్వల్లోక సద్వ్యాపితా !
ప్రజ్ఞాశక్తిపదార్థమూలకృత సృష్టిర్వ్యాంతరా వాసితా !
విశ్వవ్యాపక పంచభూతనిలయా తద్రూప చిన్మాత్రయా !
వ్యాహృత్యాఖ్య ! ప్రసిద్ధసిద్ధివరదా ! సిడ్నీపురీ శారదా !! 421.

శా. ఆహోరాత్రియమధ్యకాల నియతన్మంత్రే సదాధ్యాయతాన్
విజ్ఞానాన్వితశక్తిచేతనకృతాన్ ధ్యాయంతి యద్భూసురాన్
ఆజ్ఞాచక్రయుతా ! మనోమయవరత్కోశాధిదైవాకృతా !
సంధ్యా ! ధ్యానసమస్తభోగవరదా ! సిడ్నీపురీ శారదా !! 422.

శా. ప్రజ్ఞాపూర్ణక వేదశాస్త్రపఠనా విజ్ఞానసంపన్నయా
బ్రహ్మజ్ఞానమహత్త్వలభ్య ఘన బ్రహ్మానంద పూర్ణత్వయా !
శ్రీ విద్యాకృత సత్త్వరూప కరుణాసాంద్రాతిరేకత్వయా !
విప్రబృందనిషేవితా ! గిరిసుతా ! సిడ్నీపురీ శారదా !! 423.

(23-9-2005 శుక్రవారం)

*శ్లో. తత్త్వాసనా తత్త్వమయీ పంచకోశాంతరస్థితా !*

*నిస్సీమమహిమా నిత్యయౌవనా మదశాలినీ !!* 91

శా. స్థూలస్సూక్ష్మక కారణాకృతపదా సమ్యక్ సుఖాసీనయా !

పంచావింశతి తత్త్వపీఠ నిలయా ! సత్త్వాధిరూపాన్వితా !

శ్రీ చక్రాంతర పంచవింశతి ఘనతత్త్వాసనా ! భాసురా !

బ్రహ్మజ్ఞానసుఖాసనా ! వరగుణా ! సిడ్నీపురీ శారదా !! 424.

శా. సద్బ్రహ్మాదిక సత్యతత్త్వమనసానందాబ్ధి సంచారిణీ !

తస్మాదశ్వయజాయతేతి వినుత బ్రహ్మాత్మనారూపిణీ !

తేజోపూర్వక తత్సవిత్తువరిణా దేవస్య చింతామణీ !

తస్మైః శ్రీ పరబ్రహ్మరూపిణి ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 425.

శా. తద్రూపారహితేతి నిర్గుణపరబ్రహ్మస్వరూపాత్మయా !

సాన్నిధ్యే సగుణేనదృశ్యమహితా ! తత్త్వాన్వితాశోభితా !

సౌందర్యాన్విత సద్గుణాధిక పరబ్రహ్మేతి తత్త్వాత్మికా !

మాం తుభ్యం నమతే ! విరించి వినుతే ! సిడ్నీపురీ శారదా !! 426.

శా. జ్ఞానోల్లోల సుధామృతాబ్ధివిహరా ! యానందసిద్ధిప్రదా !

ఐశ్వర్యాది సమస్తభోగవరదా ! ధర్మార్థకామప్రదా !

దాక్షిణ్యాధిక ప్రేమపూర్ణమహితా ! మోక్షార్థసంపత్ప్రదా !

పూర్ణప్రజ్ఞమయీ ! ప్రభాగుణమయీ ! సిడ్నీపురీ శారదా !! 427.

శా. అన్నప్రాణమనోమయాది సకలకోశాంతరావాసితా !
బ్రహ్మానందసరూప నిత్యనిలయా ! యానందకోశస్థితా !
చైతన్యాత్మక శక్తిసంచరిత దేహాంతర్య సద్వాసితా !
పంచకోశయదంతరస్థితివరా ! సిద్దీపురీ శారదా !! 428.

(30-9-2005 శుక్రవారం)

శా. అవ్యక్తాధిక శక్తిసంయుత ప్రభావాధీశ ప్రజ్ఞాకృతా !
సత్కార్యాణి సుసాధనేన మహిమోపేతాన్వితా భాసితా !
మూకం సత్కవితా కృతేతు మమతా కారుణ్య సద్వీక్షతా !
నిస్సీమా మహిమా ! నితాంతప్రతిభా ! సిడ్నీపురీ శారదా !! 429.

(4-10-2005 మంగళవారం శరన్నవరాత్రి ప్రారంభం)

శా. బాల్యంయౌవనవార్ధకస్థితి విరాహిత్యేతు దేహాకృతా !
నిత్యం షోడశవర్షపూర్ణవర సౌందర్యాన్వితా భాసితా !
కాలాతీత వయోవిలాస పరిపూర్ణా ! సత్కళారాజితా !
శోభాపూరిత నిత్యయౌవన ఘనా ! సిడ్నీపురీ శారదా !! 430.

(5-10-2005 బుధవారం శరన్నవరాత్రి రెండవరోజు)

శా. భావోద్రేక కృతాధివేశ లవలేశారాహితాన్మానసా !
విశ్వాతీతగుణాధికా పరవశానందేతుభావాకృతా !
నిత్యానందసురూపిణీ ! విమల సత్యాసక్త రక్తిన్మణీ !
ధీశాలీ ! మదశాలినీ ! వరమణీ ! సిడ్నీపురీ శారదా !! 431.

(6-10-2005 గురువారం శరన్నవరాత్రి మూడవరోజు)

*శ్లో. మదఘూర్ణితరక్తాక్షీ మదపాటలగండభూః !*

*చందనద్రవదగ్ధాంగీ చాంపేయకుసుమప్రియా !!* *92*

శా. నిత్యం యౌవనప్రాభవాన్విలస రాగారుణ్య నేత్రైర్యుతా !

విశ్వానంత సమస్తశక్తి సహితత్కారుణ్యవీక్ష్యైర్యుతా !

బ్రహ్మాణీ ! మదఘూర్ణితా ! సబలరక్తాక్షీ ! కటాక్షీమణీ !

బ్రహ్మానందసుధాబ్ధి నిత్యవసినీ ! సిడ్నీపురీ శారదా !! 432.

(7-10-2005 శుక్రవారం శరన్నవరాత్రి నాల్గవరోజు)

శా. నిత్యానందమదాతిరేక శుభసంపత్త్యైక్య శోభాలయా !

గౌరశ్వేత సమిశ్రవర్ణ విభవసౌందర్య గండోజ్జ్వలా !

భావోద్రేక కృతానురాగ కరుణాపాంగాభికాంత్యైర్యుతా !

మత్తన్పాటలగండభూర్విభవతా ! సిడ్నీపురీ శారదా !! 433.

(8-10-2005 శనివారం శరన్నవరాత్రి అయిదవరోజు మధ్యాహ్నం సుదర్శనమహాయజ్ఞం)

శా. శుద్ధస్సత్త్వపరీమళాయుత సుగంధాలేపదేహాన్వితా !

బ్రహ్మజ్ఞానప్రభావభాసురఘనా వర్చస్వితాసంయుతా !

తాపన్వారణ చందనద్రవమయాదిగ్ధాంగి శోభాయుతా !

సత్త్వత్తేజమహాప్రకాశ శుభదా ! సిడ్నీపురీ శారదా !! 434.

(8-10-2005 శనివారం శరన్నవరాత్రి అయిదవరోజు రాత్రి)

శా. సత్త్వద్రూప పరాగరాహిత సుమప్రీత్యన్మనోరంజితా !

సర్వానీంద్రియమానసాయుత గుణాతీత ప్రభావాన్వితా !

యోగీన్మానస శుద్ధతేజమహితా ! యానందసమ్మోహితా !

చాంపేయాకుసుమప్రియా ! గుణమయా ! సిద్ధీపురీ శారదా !! 435.

(9-10-2005 ఆదివారం శరన్నవరాత్రి ఆరవరోజు మధ్యాహ్నం

దేవీసప్తశతీహోమం.)

*శ్లో. కుశలా కోమలాకారా కురుకుల్లా కుళేశ్వరీ !*

*కులకుండాలయా కౌళమార్గతత్పరసేవితా !!* 93

శా. సృష్టిస్థిత్లయకృత్య సర్వకళయా కౌశల్యశక్తిత్వయా !
విజ్ఞానాత్మక సర్వవేద విదితశ్శక్త్యైతు నైపుణ్యయా !
జన్మాతీతగుణా మహేశ్వరమనోహర్యాస్తు కౌశల్యయా !
సర్వక్షేమశుభాభిధాన కుశలా ! సిడ్నీపురీ శారదా !! 436.

(9-10-2005 ఆదివారం శరన్నవరాత్రి ఆరవరోజు రాత్రి)

శా. సౌందర్యాధృత సౌకుమార్య వర సౌభాగ్యాది సంపన్నతా !
సూక్ష్మశ్శక్తిసరూప తత్త్వమహితా దేహాంతరాన్ వర్తితా !
విద్యుల్లేఖమివా ప్రభాసితమహా శోభాయమానాన్వితా !
లావణ్యాధిక కోమలాకృతవరా ! సిడ్నీపురీ శారదా !! 437.

(10-10-2005 సోమవారం శరన్నవరాత్రి ఏడవరోజు)

శా. నాడీమండల ముఖ్యశక్తిమహితా రూపేణ సమ్యక్స్థితా !
శ్రీ చక్రాధిప దైవభాసిత శరీరత్కాంతి తేజోమయా !
ధ్యానన్మాత్రక ముక్తిదాతృ కురుకుల్లానామ ప్రఖ్యాతయా !
శ్యామాభా ! సకలాగమాది వినుతా ! సిడ్నీపురీ శారదా !! 438.

(11-10-2005 మంగళవారం శరన్నవరాత్రి ఎనిమిదవరోజు.)

శా. మూలాధార సహస్రమార్గ వరశక్తిర్వ్యాప్త సంచారిణీ !
సర్వజ్జీవకృపాసుపాలిత మహాకామేశ్వరీ రూపిణీ !
ముఖ్యప్రాణ సురూపిణీ ! సకల విశ్వన్మోహనాకారిణీ !
సర్వాధార కుళేశ్వరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 439.

(12-10-2005 బుధవారం శరన్నవరాత్రి తొమ్మిదవరోజు విజయదశమి నాడు మధ్యాహ్నం పూర్ణాహుతి)

శా. మూలాధార సరోజమధ్య యతిసూక్ష్మాకార సమ్యక్స్థితా !
తత్పద్మానధిగమ్య వేగగమనాన్ సాహస్రచక్రా స్సుధా
సారావర్షిత భక్తహర్ష కులకుండాధీత దివ్యాలయా !
బ్రహ్మానందసుధాబ్ధి నిత్యనిలయా ! సిడ్నీపురీ శారదా !! 440.

(14-10-2005 శుక్రవారం)

శా. తంత్రారాధన సాధనా నియత కౌళాచార యారాధ్యయా !
పారంపర్య సదానుచార మహితతత్త్వేన సంపూజ్యయా !
మూలాధారప్రధాన కౌళసుగమా నిష్ఠే సదా సేవ్యయా !
కౌళన్మార్గయ తత్పరా ! వరనుతా ! సిడ్నీపురీ శారదా !! 441.

(16-10-2005 ఆదివారం లక్షకుంకుమార్చన)

*శ్లో. కుమారగణనాధాంబా తుష్టిర్పుష్టిర్మతిధృతిః !*

*శాంతి స్వస్తిమతీ కాంతి ర్నందినీ విఘ్ననాశినీ !!* *94*

శా. ఆదిత్యాస్య చమూపతే నుత కుమారాంబాఖ్య విఖ్యాతయా !

విఘ్నాధీశ్వర యక్షరాధిగణనాధామాత ప్రఖ్యాతయా !

శక్తిర్భక్తియుతా ! కుమారగణనాధాంబా ! జగన్మాతయా !

శక్తిర్ఖ్యాత శివాప్రభావసహితా ! సిద్దీపురీ శారదా !! 442.

(18-10-2005 మంగళవారం ఆశ్వయుజ పౌర్ణమి అభిషేకం - సోమవారం గ్రహణం మూలంగా అభిషేకం చెయ్యలేదు.)

శా. ఆహంకార వినాశ శక్తి వరదా ప్రజ్ఞాన సుజ్ఞానతాన్
సత్కార్యాచరణేన శుద్ధమనసా సంతుష్ట సంభావితాన్
సృష్ట్యాంతర్య సమస్తభూతసమతా తుష్టిర్ ధృతాసంస్థితా !
తుష్టిర్నామ ప్రసిద్ధ ! దేవి నమతే ! సిడ్నీపురీ శారదా !! 443.

శా. సర్వాధార సమస్తవిశ్వకరణా ప్రజ్ఞాన్ సదా రక్షితా !
స్థూలసూక్ష్మక కారణాకృత శరీరాణ్యైక రక్షాధృతా !
ఆహారం బల ధైర్య విద్య దదతా జీవాని సత్వాలయా !
పుష్టి స్సృష్టి సదృష్టిమాత్ర వినుతా ! సిడ్నీపురీ శారదా !! 444.

శా. బుద్ధిసూక్ష్మక సర్వజీవనిలయా కార్యోన్ముఖా ధీయుతా !
వేదజ్ఞానప్రమాణమాత్ర విదితా ! విద్వజ్జనైస్సేవితా !
సర్వజ్జీవక చేతనాన్వితగుణారూపేణ సంభావితా !
బ్రహ్మేంద్రాద్యమరాది సన్నుతమతీ ! సిడ్నీపురీ శారదా !! 445.

శా. ఆంతర్యామిక ధైర్యసాహసగుణారూపాన్వితా సుస్థితా !
సత్కార్యాణి సదాచరేణ సకల స్థైర్యైతు ప్రాసాదతా !
సర్వోత్కృష్ట ప్రభావ సాహసకృతాన్ ధైర్యేణ రూపాధృతా !
శుద్ధజ్ఞానప్రభాకృతీ ! ధృతిమతీ ! సిడ్నీపురీ శారదా !! 446.

(21-10-2005 శుక్రవారం)

శా. ద్వంద్వాతీత రసానుభూతి రహిత స్థిత్యే సదా భాసితా !
షడ్వర్గాన్నిహతా ! శమాది సుగుణ శ్యోభాయమానాన్వితా !
యోగస్సాధక నిగ్రహాన్ దమ నియమ్యాధిక్య సంపన్నతా !
శాంతిర్దాంతి యశోవతీ ! గుణవతీ ! సిడ్నీపురీ శారదా !! 447.

శా. సంక్షేమాత్మక సర్వశోభనకరీ ! సౌభాగ్య సంపత్కరీ !
నిష్పాపకృత పుణ్యకార్య సమనోభావానుభవ్యంకరీ !
నాశాన్నాశకరీ ! సదా శుభకరీ ! విజ్ఞానదీప్తింకరీ !
సర్వస్వస్తిమతీ ! దయారసమతీ ! సిడ్నీపురీ శారదా !! 448.

శా. సర్వజ్జీవక చేతనాత్మక నిజవ్యాపారపారీణ త
జ్జ్యోతిర్మాత్ర ప్రభా విలాసితమయా ! విశ్వాన్ సదా పాలయా !
తేజోరూప సమస్తవస్తువిదిత ద్విజ్ఞానతత్వాకృతా !
సద్యత్కాంతి నితాంత భాసితమయా ! సిడ్నీపురీ శారదా !! 449.

శా. సృష్టిర్వ్యాప్త చరాచరాత్మక సమత్వానంద సంభావితా !
సర్వజ్జీవ మనోవికాసకలితా ! సంతోషితస్వాంతయా !
నందానంద యమందకందళిత మాయారూప ప్రఖ్యాతయా !
లోకానందిత నందినీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 450.

శా. సత్సంకల్ప కృతేతు కార్య సమలగ్నాయత్త శక్తిత్వయా !
శ్రద్ధా భక్తి సుబుద్ధి సిద్ధి వరదా ! సద్వర్తనా వర్తయా !
కార్యాటంక విసంకటాహరణ ! సత్కార్యానుమోదప్రియా !
సుహృద్భాషిణి ! విఘ్ననాశిని ! వరే ! సిడ్నీపురీ శారదా !! 451.

(28-10-2005 శుక్రవారం)

*శ్లో. తేజోవతీ త్రినయనా లోలాక్షీ కామరూపిణీ !*
*మాలినీ హంసినీ మాతా మలయాచలవాసినీ !!* 95

శా. సూర్యేందుప్రభశోభితా ! సుమహితా ! బ్రహ్మాండప్రాకాశయా !
శ్రీ చక్రావరణే సదా ప్రభవతా ! దీప్త్యర్క రోచిర్యుతా !
సర్వౌన్నత్య ప్రభావిభాసితవతీ ! తేజోవతీ ! ధీమతీ !
అత్యంత ప్రతిభాసమాన విభవా ! సిడ్నీపురీ శారదా !! 452.

శా. చంద్రార్కాగ్నిప్రభావిభాస ఘనతేజోదీప్త నేత్రోజ్జ్వలా !
రాత్రిర్యామదివేతి సంధ్య విపులత్కాలాని సంకేతయా
సృష్టిస్థితిలయకార్యదర్శన మహాశక్త్యాభిసంపన్నతా !
జ్ఞానాత్మైక్య సుభావనా! త్రినయనా ! సిడ్నీపురీ శారదా !! 453.

శా. దివ్యత్కాంతిప్రదీప్త ధీర సమదృష్టిర్మోహశోభాకృతా !
దేవస్త్రీ సువిలాస భాసిత కురంగాక్ష్యైతు సమ్మోహితా !
కామేశ్వర్య మనోభిరామకలితా ! సౌందర్య సంశోభితా !
లోలాక్షీ వరకామరూపిణి ! మణీ ! సిడ్నీపురీ శారదా !! 454.

(4-11-2005 శుక్రవారం)

శా. విజ్ఞానాన్విత వాఙ్మయాకృత వరవ్యక్త్యాభివ్యక్తిత్వయా !
దివ్యన్మాతృకవర్ణమాల గళశోభాలంకృతా దీప్తయా !
సర్వజ్జీవక చేతనాత్మకగుణ స్సూత్రేణ సంకేతయా !
విశ్వవ్యాపిని ! మాలినీ ! యమలినీ ! సిడ్నీపురీ శారదా !! 455.

శా. జ్ఞానాజ్ఞానవివేచనాధృతియుతా యోగీశ్వరాన్మానసా
స్తిష్ఠంతే ఘనశక్తిరూపవిదితా ! యాత్మానుసంధియతా !
విశ్వవ్యాప్త జనాంతరస్థ పరమాత్మారూప తేజోమయా !
సోహం నామక హంసినీ ! విలసనీ ! సిడ్నీపురీ శారదా !! 456.

శా. అవ్యక్తాద్భుత ప్రేమపూత యమితానందానుసంధియతా !
సర్వాన్ వాఙ్మయమూలమాతృక సువర్ణాకార చిన్మాత్రకా !
కల్పాంత ప్రళయేన సర్వజగతీ ప్రాదుర్భవా కారణా !
మాతా ! శాస్త్రవరాగమాది వినుతా ! సిడ్నీపురీ శారదా !! 457.

శా. శుద్ధస్సత్త్వగుణాన్వితామహిత దివ్యద్గంధ వృక్షావృతా
ద్గిర్యాధీశ తటిత్రదేశ సుమనస్సంతోషితా వాసితా !
సర్వాహ్లాద ప్రదాయినీ ! సుమలయాద్గిర్యాస్పదావాసినీ !
శోభానంద ప్రభావభాసురమణీ ! సిడ్నీపురీ శారదా !! 458.

(11-11-2005 శుక్రవారం)

*శ్లో. సుముఖీ నళినీ స్సుభ్రూ శ్శోభనా సురనాయికా !*
*కాలకంఠీ కాంతిమతీ క్షోభిణీ సూక్ష్మరూపిణీ !!* *96*

శా. జ్ఞానస్తేజస శోభితానన శుభప్రాసంగ సానందయా !
యోగస్వాధిత మాధురీ మహిత భాషాభూషితాభాసితా !
చైతన్యాత్మక సర్వశక్తి సహితా ! విశ్వాన్ కృపాలాలితా !
బ్రహ్మానందరసాధిదైవ సుముఖీ ! సిడ్నీపురీ శారదా !! 459.

శా. సౌందర్యేణ సమస్తదేహవర పద్మాలంకృతా శోభితా !
సత్త్వల్లక్షణ పద్మినీగుణయుతా సౌభాగ్య సల్లక్షితా !
బిందున్మాత్రక సౌకుమార్య సుమశోభాభాస లక్షణ్యతా !
సంపద్రూపగుణాభిరామ నళినీ ! సిడ్నీపురీ శారదా !! 460.

(15-11-2005 మంగళవారం కార్తీకపౌర్ణమి)

శా. ఆజ్ఞాచక్ర ప్రభప్రవర్తిత సదానందానుభవ్యాత్మకా !
సంధ్యాతేజమయా ! విలాసకలిత భ్రూమధ్యసౌందర్యయా !
శోభావిష్కృత మన్మధస్య ధనురాకారేణ వైరాజతా !
సుభ్రూః ! విభ్రమప్రాభవాద్గుణయుతా ! సిడ్నీపురీ శారదా !! 461.

శా. లావణ్యేన సురాంగనా సమధికా రూపాన్వితా భాసితా !
తేజోరాశి సముద్భవా యఖిలతా భాసేతి కాంతిస్థితా !
స్వచ్ఛద్భావన భాసమాన తవ సాన్నిధ్యే పవిత్రాకృతా !
నిత్యానందక శోభనా ! సురఘునా ! సిడ్నీపురీ శారదా !! 462.

శా. సర్వాదిత్య యమేయ ప్రాభవగుణ శ్శక్త్యాధికా సంయుతా !
లోకాధీశ సురేంద్రసైన్య యధిరాజాధిక్య గర్వోన్నతా !
శిష్టరక్షణ దైత్యనాశనకృతే దేవాధిదేవాన్నుతా !
శ్రీ శక్తీ ! సురనాయకా ! వరనికా ! సిడ్నీపురీ శారదా !! 463.

(18-11-2005 శుక్రవారం)

శా. ఘోరాభీల విషాన్నియమితా కంఠే మహేశార్ధ దే
హా భాస్వత్తర నీలలోహితగళా ! కాలాధిదైవాత్మకా !
మాధుర్యామృత వాగ్ఝరీమహిత ధీరా ! కాలకంఠీవరా !
కాలాతీత సుపాలనాత్పరతరా ! సిడ్నీపురీ శారదా !! 464.

శా. తేజోరూప మహత్త్వప్రాభవ శరీరత్కాంతి శోభాయుతా !
ప్రజ్ఞానాత్మక శక్తిచేతనకృతోల్లాసానుభావాధృతా !
శుద్ధస్సత్త్వప్రకాశధీర కమనీయానంద రమ్యాకృతా !
దివ్యత్కాంతిమతీ ! ప్రభాగుణమతీ ! సిడ్నీపురీ శారదా !! 465.

శా. కల్పాంతేన పునర్విసృష్టికరణే శర్వాన్మనశ్చింతయా
సంకల్పం జ్వలతే కృపాధికమయాన్ బ్రహ్మాండ సంవర్ధయా
భావన్మన్మధచిత్తవృత్తి ఘనవిజ్ఞానాత్మకా క్షోభిణీ !
భక్తానుగ్రహకారిణీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 466.

శా. దేహాభ్యంతర కోశమూలనిలయా ! సర్వాంతరా వ్యాపయా !
ఇచ్ఛామూలక ఈశ్వరస్య మనసోల్లాసానురాగాకృతా !
ఆత్మతత్త్వ యణోరణీయ మహతో శక్తిర్మహీయాన్ గుణాన్
సూక్ష్మాధారక సూక్ష్మరూపిణి మణీ ! సిడ్నీపురీ శారదా !! 467.

(25-11-2005 శుక్రవారం)

*శ్లో. వజ్రేశ్వరీ వామదేవీ వయోవస్థావివర్జితా !*
*సిద్ధేశ్వరీ సిద్ధవిద్యా సిద్ధమాతా యశస్వినీ !!* 97

శా. వాఙ్మాలాత్మక మంత్రదైవత మహాయంత్రాధిశక్త్యాత్మకా !
నిత్యా షోడశమాతృరూప ఘనప్రఖ్యాతా ! శుభాభీష్టదా !
శ్రీ చక్రాంతరగుప్తశక్తిమహితా ! వజ్రేశ్వరీ దేవతా !
వజ్రస్థాగిత దివ్యభూషణధరా ! సిఢ్నీపురీ శారదా !! 468.

శా. సౌందర్యాన్విత శోభితాకృత మహత్త్వద్రూప ప్రాకాశతా !
వామాంకే యధితిష్ఠ శంభు సుమనోరాగోల్లసద్వీక్షితా !
వామార్ధస్థిత విశ్వపాలనకృతా శర్వేతు సంతుష్టతా !
విశ్వాధీశ్వర వామదేవి విదితా ! సిఢ్నీపురీ శారదా !! 469.

శా. బాల్యం శైశవ వార్ధకాది వయసాతీతే సదా యౌవనా !
జాగృత్ స్వప్న సుషుప్త్యవస్థరహితా ! చైతన్యశక్తి త్వయా !
కాలాతీత గుణాధికా వరవయోవస్థాని సద్వర్జితా !
లావణ్యా ! మణిపూరచక్రనిలయా ! సిఢ్నీపురీ శారదా !! 470.

(2-12-2005 శుక్రవారం)

శా. యోగాభ్యాసక సిద్ధిసాధక వరస్సిద్ధ్యై సదా పూజితా !
ప్రాకామ్యాది ప్రసిద్ధసిద్ధిమహిత శ్రీచక్ర బాహ్యస్థిత
స్సిద్ధస్సాధ్యసురేంద్రసేవితపదా ! ఈశిత్వ సిద్ధేశ్వరీ !
స్వాధిష్ఠాన ప్రసిద్ధ చక్రనిలయా ! సిడ్నీపురీ శారదా !! 471.

శా. మంత్రోపాసన లక్ష్యశుద్ధివరదా ! విజ్ఞానసంపత్ప్రదా !
సత్సంకల్పకృతేన మంత్రజపతాన్ సంక్షేమ సంభూయతాన్
వైరాగ్యాది సమస్త సద్గుణయుత స్సిద్ధేతు సంసేవితా !
ఆధారస్థిత సిద్ధవిద్య వినుతా ! సిడ్నీపురీ శారదా !! 472.

శా. సర్వాపద్వినివార రక్షణ సదానుద్యుక్త సిద్ధత్వయా !
పూర్ణజ్ఞాన సనందనాది మునిశ్రేష్ఠానీక సంకీర్తయా !
ఆజ్ఞాచక్రయధిష్ఠ సర్వ వినుతా ! యా సిద్ధమాతాఖ్యయా !
సర్వాభీష్టద ముక్తిదాయిని వరే ! సిడ్నీపురీ శారదా !! 473.

శా. గాఢాంధప్రవినాశ కాంతిప్రదతా రాత్ర్యాఖ్య ప్రఖ్యాతయా !
కామేశ్వర్య మహద్యశాని సకల వ్యాప్తే సదా భాసితా !
జ్ఞానానంద సమస్తసిద్ధి వరదా ! సత్కీర్తి శోభాయుతా !
సిద్ధిర్మాత్ర యశస్వినీ ! వరఖనీ ! సిడ్నీపురీ శారదా !! 474.

(9-12-2005 శుక్రవారం)

*శ్లో. విశుద్ధిచక్రనిలయా౽రక్తవర్ణా త్రిలోచనా !*

*ఖట్వాంగాది ప్రహరణా వదనైక సమన్వితా !!* *98*

శా. శ్వేతద్వర్ణక షోడశద్దళయుతా పద్మాసనా భాసయా !

దివ్యష్షోడశ శక్తిమండిత మహావజ్రేశ్వరీ రూపయా !

శుద్ధిర్వాగ్విధవైఖరీ మహిత సిద్ధస్సాధ్య సంకీర్తయా !

సత్త్వాకార ! విశుద్ధిచక్రనిలయా ! సిడ్నీపురీ శారదా !! 475.

శా. యా శ్వేతారుణ వర్ణమిశ్రిత కళారూపేణ సంశోభితా !

వాగ్రూపాత్మక యగ్నిబీజవిదితా ! వాఙ్మానసాధిష్ఠితా !

డాకిన్యాఖ్యవరాదిశక్తిసహితా ! గాంభీర్యతేజాద్భుతా !

ఆరక్తాన్విత వర్ణభాసురవరా ! సిడ్నీపురీ శారదా !! 476.

శా. సోమాదిత్యవరాగ్నికాంతి మహితత్త్వాధికా తేజసా !

రాత్రిస్సంధ్యదివా త్రికాలవిదిత త్కాలాని సంకేతయా !

ఋక్సామాయజురాది వేదవిదితద్విజ్ఞాన సంప్రత్ప్రదా !

కాలాతీత త్రిలోచనా ! సునయనా ! సిడ్నీపురీ శారదా !! 477.

(15-12-2005 గురువారం మార్గశిరపౌర్ణమి)

శా. ఖడ్గం శూల సచర్మశోభితవరా ఖట్వాంగదా యాయుధాన్
హస్తాన్ ధారయ దైత్యనాశనకరాన్ శిష్టాన్ సదా పాలయాన్
శక్తిర్మూలక మూలచక్రనిలయా ! వజ్రేశ్వరీ రూపయా !
ఖట్వాంగాది వరాయుధప్రహరణా ! సిద్ధీపురీ శారదా !! 478.

శా. బ్రహ్మజ్ఞానప్రపూర్ణ ప్రజ్ఞ నయనప్రాకాశ కాంతిర్యుతా !
సత్సంభాషణ మాధురీస్మితముఖా ! యానందచిద్రూపకా !
సత్త్వస్తేజస కాయకాంతికలితా ! సర్వాన్ సదా రక్షయా !
శ్రీమాతా ! వదనైక సంయుత నుతా ! సిద్ధీపురీ శారదా !! 479.

(16-12-2005 శుక్రవారం)

*శ్లో. పాయసాన్నప్రియా త్వక్‌స్థా పశులోక భయంకరీ !*

*అమృతాదిమహాశక్తిసంవృతా డాకినీశ్వరీ !!* 99

శా. శక్తిర్ఖ్యాత విశుద్ధిచక్రయధిప ప్రీత్యేతు సద్భోజనా
స్సర్వశ్రేష్ఠ సుమాధురీమహిత గోక్షీరాన్న సంప్రీతయా !
దుగ్ధం తండుల గోఘృతా గుడయుతా తత్పాయసాన్నప్రియా !
లోకానాం సమపాలనాత్పరతరా ! సిడ్నీపురీ శారదా !! 480.

శా. స్సృగ్ మాంసాదిక ధాతునిర్మిత శరీరాకార ప్రాకార త
శ్చర్మాధిష్ఠిత శక్తిసంయుత సదా జీవాని సంరక్షయా !
స్పర్శజ్ఞానప్రదాత్ర సిద్ధివరదా ! సర్వజ్ఞశక్త్యాత్మకా !
త్వక్‌స్థా ! విశ్వసురక్షదీక్షమహితా ! సిడ్నీపురీ శారదా !! 481.

శా. అజ్ఞానాంధపశుప్రవృత్తిచరిత జ్జీవాని శిక్షంకరీ !
రక్తాక్షాన్మహిషాసురాది ఘనదైత్యశ్శక్తి నాశంకరీ !
ద్వైధీభావ ప్రభావజాత పశులోకానీక భీతింకరీ !
అద్వైతామృత పూర్ణ ప్రజ్ఞలహరీ ! సిడ్నీపురీ శారదా !! 482.

శా. ఆకారాదిక ప్రాణశబ్దయుత నామాధీత శక్త్యాన్వితా !
శోభాపూరిత షోడశద్దళ సరోజాధిష్ఠితా ! ధీయుతా !
దేహాంతర్య విశుద్ధిచక్ర యమృతాశక్త్యేపరా సంవృతా !
ఐశ్వర్యాది సమస్తభోగవరదా ! సిడ్నీపురీ శారదా !! 483.

శా. కంఠస్థాన విశుద్ధిచక్రనిలయా ! ఖట్వాంగ ఖడ్గం ధరా !
వక్త్రైణైక త్రినేత్రసంయుతవరా ! చర్మాంబరా ధారిణీ !
డాకారాన్విత బీజమంత్రవినుతా ! వీరాది సంసేవితా !
జీవద్రక్షక డాకినీశ్వరి వరే ! సిడ్నీపురీ శారదా !! 484.

(23-12-2005 శుక్రవారం)

*శ్లో. అనాహతాబ్జనిలయా శ్యామాభా వదనద్వయా !*

*దంష్ట్రోజ్జ్వలాక్షమాలాదిధరా రుధిరసంస్థితా !!* *100*

శా. వాయుత్తత్త్వక చక్రమూల వరశక్తిర్వ్యక్త సంశోభితా !
స్వర్ణద్వర్ణవిరాజమాన కమలస్సంవాసితా భాసితా !
ప్రాణాద్వాయునియంత్రణాగుణయుతా ! ప్రజ్ఞాప్రభావాన్వితా !
శబ్దస్థాన యనాహతాబ్జనిలయా ! సిద్ధీపురీ శారదా !! 485.

శా. మోహాధిక్యగుణాయుతాద్భుత ఘనశ్యామాభిరామాకృతా !
శాతిక్షాంతిప్రభా ! యనాహతమహాపద్మాసనా దేవతా !
సర్వజ్జీవ హృదంతరాళదహరాకాశే సదా సుస్థితా !
శ్యామాభా ! విమలాంతరంగ ప్రతిభా ! సిద్ధీపురీ శారదా !! 486.

శా. కాంతిర్వ్యాపక వామదేవవదనా ! సత్చిద్వరాశక్తయా !
ఆకర్షాన్వివికర్షణాత్మక యుగశ్శక్తేతు సంపన్నతా !
వాయుత్తత్త్వ నియంత్రణాధిగుణ చక్రాధిష్ఠితా శోభితా !
శ్రీమాయా ! వదనద్వయా ! గుణమయా ! సిద్ధీపురీ శారదా !! 487.

(30-12-2005 శుక్రవారం)

శా. శ్యామచ్ఛాయయుతా భయంకర మహాదంష్ట్రే విరాజాకృతా !
శ్వేతద్వర్ణక దంతమండితవరత్కాంతేన ప్రాకాశతా !
ప్రాణాయామప్రకారయోగ నియమాశ్శోభేన దంష్ట్రోజ్జ్వలా !
పద్మాధిష్ఠిత ప్రాణశక్తివరదా ! సిద్ధీపురీ శారదా !! 488.

శా. ఆదిక్షాంత సవర్ణమాలికధరా ! వాగ్ధీరసంపన్నతా !
భాషామాధురితత్త్వ శక్తిఘనతా వాగ్దేవతారూపిణీ !
సిద్ధిద్దాత్రి ! విశుద్ధిచక్రనిలయా ! శ్రీ విద్య సంవేదితా !
శూలాద్యాయుధ యక్షమాలధరతా ! సిద్ధీపురీ శారదా !! 489.

శా. సర్వశ్రేష్ఠ యనాహతా సరసిజాధిష్ఠే సదా శోభితా !
దేహాంతర్యక రక్తధాతునిలయా ! యావామదేవ్యాఖ్యయా !
సత్త్వశ్శక్తిప్రవాహమూల రుధిరాసమ్యక్స్థితా సర్వదా !
జీవాన్రక్షణ సర్వశక్తిమహితా ! సిద్ధీపురీ శారదా !! 490.

(6-1-2006 శుక్రవారం)

*శ్లో. కాళరాత్ర్యాదిశక్త్యౌఘవృతా స్నిగ్ధౌదనప్రియా !*

*మహావీరేంద్రవరదా రాకిణ్యంబా స్వరూపిణీ !!* 101

శా. ఘంటాధారిణి టంకహస్త విజయా గాయత్రి ఠంకారిణీ !

ఛాయా జ్ఞామిని వ్రీరూపిణి వరా ఝుంకారి ఖాతీతయా !

చంద్రోద్భాసిత కాళరాత్రిఘనశక్త్యౌఘాని సర్వావృతా !

ద్వాదశ్యాద్దళపద్మసంస్థితవరా ! సిడ్నీపురీ శారదా !! 491.

శా. గోక్షీరఘృతసంయుతా మిళితయా సద్భోజనప్రీతయా !

భక్ష్యం భోజ్యయుతం సమగ్రరుచిరం యారోగ్యసంవర్ధనం !

యోగాభ్యాసకదోహదం సుమధురం స్నిగ్ధౌదనప్రీతయా !

జీవారోగ్యసురక్షణాధృతియుతా ! సిడ్నీపురీ శారదా !! 492.

శా. విష్ణుబ్రహ్మసురేంద్రవీరవర శక్తిత్తత్త్వ ధైర్యప్రదా !

ధైర్యోత్సాహప్రపూర్ణ సాహసవరాన్ సంప్రీతయేస్సర్వదా !

శ్రీ చక్రార్చిత యోగిపుంగవ మహావీరేంద్రసంపద్వరా !

బ్రహ్మానంద సదానుభావవరదా ! సిడ్నీపురీ శారదా !! 493.

శా. హృత్పద్మస్థిత నీలవర్ణిని మహాదంష్ట్రోజ్జ్వలా శోభినీ !

చక్రాద్యాయుధధారిణీ ! త్రినయనీ ! స్తోత్రేన సంతోషిణీ !

శ్రీ విద్యామృతపానలోల విదుషోపాసే సదాతోషిణీ !

రాకిణ్యంబసురూపిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 494.

(13-1-2006 శుక్రవారం పుష్యపౌర్ణమి)

*శ్లో॥ మణిపూరాబ్జనిలయా వదనత్రయసంయుతా !*
*వజ్రాదికాయుధోపేతా డామర్యాదిభిరావృతా !!* 102

శా. ఆపస్తత్త్వగుణాన్వితా దశదళాపద్మస్యమధ్యస్థితా !
విష్ణుగ్రంథివిభేదసాధకనుతా ! వీరేంద్రసంపూజితా !
శ్రీ బీజాక్షరశక్తిభూత మణిపూరాబ్జాధిసంవాసితా !
వార్థక్యాదియవస్థలేశ రహితా ! సిడ్నీపురీ శారదా !! 495.

శా. సత్త్వద్రాజసతామసాద్గుణ సమాహారేణ సంభావితా !
భూతర్భావిక వర్తమాన సమయత్కాలాని సంకేతయా !
సృష్టిస్థిత్లయ పర్యవేక్షణక్రియాకర్తృత్వ భోక్తృత్వయా !
శ్రీ మాతా ! వదనత్రయా ! వరయుతా ! సిడ్నీపురీ శారదా !! 496.

శా. వజ్రం దండ సశక్తిధార్య యభయన్ముద్రేతు సంశోభితా !
సర్వశ్శక్తిసమన్వితా ! గుణయుతా ! విజ్ఞానపూర్ణాన్వితా !
మాహేంద్రాయుధ మంత్రశక్తివరదా ! వజ్రాదికా సాయుధో
పేతా ! జ్ఞానసుపూత ! విశ్వవినుతా ! సిడ్నీపురీ శారదా !! 497.

శా. మాతా ! డామరి ణామిరీ వరనుతా ! ఢంకారిణీ ! తామసీ !
స్థాణ్వీ ! ధాత్రియ పార్వతీ ఘనసదానందాభి దాక్షాయణీ !
ఘట్కారిణ్యవరేణ్యశక్తివినుతా ! పాపౌఘవిధ్వంసకా !
డామర్యాదిభిరావృతా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 498.

(20-1-2006 శుక్రవారం)

*శ్లో. రక్తవర్ణా మాంసనిష్ఠా గుడాన్నప్రీతమానసా !*
*సమస్తభక్తసుఖదా లాకిన్యంబా స్వరూపిణీ !!* *103*

శా. బాలార్కారుణకాంతితేజ విలసత్ శోభాయమానాకృతా !
సర్వప్రాణిశరీరసద్భర సదా చైతన్యజీవప్రదా !
శక్తిత్వామ్ మణిపూరచక్ర యధిదేవీ ! జ్ఞానముద్రాన్వితా !
తేజస్తేజస రక్తవర్ణ విదితా ! సిడ్నీపురీ శారదా !! 499.

శా. సర్వప్రాణిశరీరపుష్టికరణా యారోగ్యదా సర్వదా !
జీవశ్శక్తిసచేతనాధృతవరా సాకార ధీరాకృతా !
యోగాభ్యాసక దేహసంస్థితవరా ! యామాంసనిష్ఠాఖ్యయా !
ధాతుప్రీతగుణాన్వితా ! బుధనుతా ! సిడ్నీపురీ శారదా !! 500.

శా. మాధుర్యాద్రస ఇక్షుఖండజనితాన్ పక్వాన్ గుడాన్ సంయుతాన్
దుగ్ధం తండుల నారికేళశకలాన్ సాజ్యేన సమ్మిశ్రతా !
నైవేద్యం దద భక్తరక్షణకళాపారీణ కారుణ్య స
త్ప్రేమాకార ! గుడాన్నప్రీతమనసా ! సిడ్నీపురీ శారదా !! 501.

శా. ఆర్తాన్ యాపద దుఃఖశోకశమనా శాంతిక్షమా దద్యతా !
జిజ్ఞాసాన్ ఘనవిద్యచింతనపరాన్ ప్రజ్ఞా ప్రభావాత్ప్రదా !
అర్థార్థీన్ సుఖభోగభాగ్యశుభసంపద్వృద్ధి ప్రాసాదతా !
జ్ఞానిర్మోక్ష సమస్తభక్తసుఖదా ! సిడ్నీపురీ శారదా !! 502.

శా. శక్తిర్మాత్రక నాభిచక్రనిలయే ! సౌదామినీ మూర్తయే !
అగ్నిర్బీజకమధ్య రుద్రసహితసౌజన్య సంప్రీతయే !
డామర్యాదిపరీతశక్తి మణిపూరాబ్జే సదా సుస్థితే !
లాకిన్యంబ సురూపిణీ ! శుభగుణీ ! సిద్ధీపురీ శారదా !! 503.

(27-1-2006 శుక్రవారం)